Issued – April 1955



THE
ANDHRA LEGISLATIVE ASSEMBLY

DEBATES

(CAMP) WALTAIR

OFFICIAL REPORT

FRIDAY, THE 28TH MAY 1954.

VOLUME IX—NO. 3

CONTENTS

PRINTED AT

SREE RAMA PRESS,

MADRAS—21.

FOR THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS,

KURNOOL.

1955

PRICE: 6 *annas*

THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

FRIDAY, the 28th May 1954.

The House met in the T. L. N. Hall, Andhra University Campus, Waltair, at nine of the clock, Mr. Deputy Speaker, (Sri Pasala Suryachandra Rao) in the Chair.

QUESTIONS AND ANSWERS

Starred Questions

STARRED QUESTIONS POSTPONED FROM THE LIST FOR 27-5-1951.

IRON ORE IN ANDHRA

651*1481 Q:— Sri K. Krishna Rao — Will the Hon. the Minister for Education and Industries be pleased to state.

(a) How much quantity of Iron ore mined in Nellore, Chittoor, Kurnool and Krishna Districts has been exported to foreign countries in 1952-53, and upto 3-12-1953 in 1953-54,

(b) the steps taken by the Government to start a factory to utilise the iron ore in Andhra, to make it into finished or semifinished goods; and

(c) the countries to which this iron ore was exported during the periods mentioned in (a)?

The Hon. Sri S. B. P. Pattabirama Rao:

(a) The information is as follows:-

	1952-53	1953-54 (upto 31-12-1953)
	(figures are in tons)	
Nellore	Nil	Nil
Chittoor	12,014	13,700
Krishna	Nil	25,000
Kurnool	9,177	30,164

(b) The Government are examining the question as to how best the iron ore available can be utilised within the country.

(c) Japan and Czechoslovokia.

అంకెలు తెలుగులో చెప్పనక్కరలేదు అనుకొంటాను.

Sri K. Krishna Rao.— అధ్యక్షా, సంవత్సరం, సంవత్సరానికి, ఆంధ్ర దేశంలో ముడియినుము జాస్తిగా ఎగుమతి అవుతున్నది. ఒక factory యిక్కడపెట్టి heavy industries పెట్టడానికి తగుమైనటువంటి చర్యలు యింతవరకు ప్రభుత్వం యేమితీసుకున్నారు ?

The Hon Sri S B P. Pattabhirama Rao.— ఈ heavy industry అంటే యేమిటా అని యిదివరకు ఒకసారి అనుమానంవచ్చింది, Steel plant అని ఒకరు అర్థంచెప్పారు కృష్ణారావుగారి అభిప్రాయంకూడా అదే అయివుంటుంది. steel plant ను India లోనే పెట్టే అవకాశాలు పరిశీలించి కేంద్ర ప్రభుత్వమే ఒక నిర్ణయానికి రాలేకపోయింది. మనరాష్ట్రంలో ఏవిధమైన అవకాశంలేదని geologists చెప్పారు. Dr Day, ప్రొఫెసరు మహాదేవన్‌గార్లను అడిగాను. అవకాశాలు లేవని చెప్పారు. తగినంత iron ore గాని బొగ్గుగాని లేనందువల్ల steel plant పెట్టడానికి అవకాశాలులేవు అన్నారు. Pig iron plant పెట్టడానికిగల అవకాశాలను పరిశోధన చేస్తున్నారు. నిన్న మొన్న జగ్గయ్యపేటలోవుండి పరిశోధనచేశారు. Andhra Geological Survey, ప్రొఫెసరు మహాదేవన్‌గారు పరిశోధన చేస్తున్నారు. వారి figures ను బట్టి పరిశీలన చేసినతరువాత దానిగురించి చర్యలుతీసుకోడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

Sri K Krishna Rao — అధ్యక్షా ఇక్కడ steel చేయడానికి మధ్య గోదావరి velley లో iron వుంది, మచ్‌ఖండ్‌నుంచి energy వస్తుంది, ఆంధ్రదేశంలో natural resources వున్నాయి కాబట్టి వాటిని వినియోగించి steel plant ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

The Hon Sri S. B. P. Pattabhirama Rao.— కృష్ణారావుగారు చెప్పింది వింటూవుంటే ఒకమాట జ్ఞాపకంవచ్చింది. పెళ్లికూతురులేని పెండ్లి అన్నట్టువుంది. బాజాలు భజంత్రీలు పందిర్లు అన్నీవుండవచ్చు గాని పెళ్లికూతురులేకుండా పెళ్లి ఎట్లా అవుతుంది ? అన్నీవుండవచ్చు, electrical energy వుండవచ్చు, కాని తగినంత coal, iron ore లేనిదే steel plant పెట్టడానికి వీలులేదు. పెద్ద పెద్ద geological experts యొక్క లెక్కల ప్రకారం iron ore తగినంత ఆంధ్రరాష్ట్రంలో లేదనీ అందు చేత steel plant పెట్టడానికి వీలులేదనీ చెప్పారు,

R. Venkatajagga Rao :— మనరాష్ట్రంలో పెట్టడానికి తగినంత అవకాశం లేకపోతే లేకపోవచ్చును. మీరు చెప్పినట్లు ఐతే మనదేశ శ్రేయస్సు దృష్టిలోపెట్టుకుని ఖనిజసంపత్తిమనదేశంనుంచి బైటకుపోకుండా ఉండుటకు ప్రభుత్వం ఆలోచించి, దాన్ని బైటకు ఎగుమతికాకుండా చూస్తుందా? ఈ విషయం కనీసం ఆలోచనలోయున్నదా అని అడుగుతున్నాను.

28th May 1954]

The Hon Sri S B P Pattabhirama Ra[o] ... ఉత్ప ప్రభుత్వానికి మొదట దృష్టిలోయున్నదని వేరే చెప్పనక్కర్లేదు ఇది బైటకుపోకుండా అంటే వారి ఉద్దేశ్యం దేశందాటి ఇతరదేశాలకుపోకుండా అని అనుకుంటాను. ఆ powers కేంద్ర ప్రభుత్వానికి గాని, మనకు లేవు.

Sri Vavilala Gopalakrishnaiah — అధ్యక్షా ! Pig iron produce చేయడం విషయమై ఆలోచిస్తామన్నారు. అంతవరకూ ఆంధ్రరాష్ట్రంలో ఇనుము బైటకు పోకుండా చేస్తారా ? ఈ అధికారం కేంద్ర ప్రభుత్వంచేతులో ఉన్నదన్నారు. ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి ఆంధ్రదేశంనుంచి ఇనుము బైటకుతీసుకపోకుండా చేస్తారా ?

The Hon Sri S B. P Pattabhirama Rao .— మన ఆంధ్ర విశ్వ విద్యాలయంలోనివారిని కోరి అక్కడకుపంపాం. త్వరలో లెక్కలు తెప్పిస్తాయున్నాం. కేంద్ర ప్రభుత్వాన్ని మనం పంపవద్దని కోరినప్పుడు తగినన్ని ఆధారాలు కనిపించకుండా చెబితే బాగుంటుందా ? ఎక్కడకూ పంపించం, మేమూ ఉపయోగించం అంటే అక్కడ భూమిగలవారికి నష్టంకల్గించినవాళ్ళం అవుతాం. రైతుకూ, ఆంధ్రరాష్ట్రానికీకూడా లాభం చూపించేపద్ధతిలో పెడితే మంచిది. అట్లా చేయలేనిపక్షంలో మనం అడ్డంతగిలినవాళ్ళం అవుతాం. Mahadevan గారి ఆధ్వర్యాన కొంతమంది విద్యార్థులు వెళ్ళి అక్కడ పని చేస్తున్నారు. చేసినతరువాత తగిన action తీసుకొనుటకు చూస్తూయున్నాం. "Professor Mahadevan has suggested that these deposits can form a convenient unit for manufacturing pig iron on a small scale, even though they may not be sufficient for starting an iron industry.

Sri R. Siddanna Gowd :— మంత్రిగారు మొదటిప్రశ్నకు జవాబిస్తూ iron ore జపానుకు పంపబడుచున్నదని చెప్పుచున్నారు. అది విదేశాలకు ఎందుకు పంపాలి ? భారతదేశంలో steel plants ఉన్నవే. మైసూరురాష్ట్రంలోని భద్రావతి plant మనకు సన్నిహితంగాయున్నది. అక్కడకు పంపడం economic గా లాభకరంగాయుంటుంది. అట్లా చేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao :— ముఖ్యంగా రెండు ప్రశ్నలున్నవి. వారు పంపిస్తున్నారని Xతాన్నిగురించి చెబుతున్నారు. The countries to which this iron was exported had already been mentioned in my answer. They are Japan and Czechoslovakia. ఆ కాలంలో ఎక్కడకు పంపినారో అంటే జపానుకు, జెకోస్లోవేకియాకు పంపినట్లు మనవిచేశాను. ఇంతకు ముందు చెప్పినట్లు ఎక్కడకుపంపాలో, ఏవిధంగాపంపాలో కేంద్రప్రభుత్వం తెలియ్యాలిగాని

[28th May 1954

చట్టరీత్యా మనకు అధికారంలేదు. విధానంలో మార్పుచేయుటకు కేంద్రప్రభుత్వం దాని విషయమై వ్రాసింది. దానికి జవాబువంపాము

Sri C. V. K. Rao — గనులు లేనటువంటి జపాను, ఇంగ్లండుదేశాలలో steel plants, pig iron plants వర్ధిల్లుతోంటే, మనప్రాంతంలో జగ్గయ్యపేట సమీపంలోనూ, భద్రాచలందగ్గర ఈ ముడిపదార్థాలు దొరుకుచున్నప్పుడు, ఎందుచేత ఈ ప్రభుత్వం ఆంధ్రదేశంలో ఒక iron పరిశ్రమ ఏర్పర్చుటకు సాహసించడంలేదు. బహుశ పాశ్చాత్యులప్రోద్బలంచేత వెనుకంజవేస్తోందని అనుకుంటున్నాను. అది నిజమేనా ?

The Hon. Sri S B P. Pattabhirama Rao . — చాలా ఆశ్చర్యంగా యున్నది. రావుగారివంటి మేధావి ఈ ప్రశ్నవేయడం చాలా ఆశ్చర్యం. ఈ ఖనిజం జకోస్లావేకియాకుకూడా వెళ్ళుచున్నదని చెబుతున్నాను. ఆ control మనచేతులతో లేదని చెబుతున్నాను. కనుక iron plant పెట్టండి, iron industry పెట్టండి అంటే ఏమి చెబుతాను. Prospects చూచి జనం వస్తారుగాని లేకపోతే విరగబడరు. ఎంత ore ఉంటుందో ముందు సర్వేజరుగుతోంది. విషయాలు సమగ్రంగా పరిశీలనచేయనిదే steel plant పెట్టండి అంటే చిన్న shed వేయమన్నట్లు చెబుతున్నారు. చాలా ఆశ్చర్యంగా ఉంది.

Sri C. Subbarayudu — V. రామకృష్ణాగారు కర్నూలులో cement factory పెట్టేసందర్భంలో iron plant పెడతారని వదంతులు ఉన్నవి. అవి మంత్రి గారికి తెలుసునా ?

The Hon Sri. S. B. P. Pattabhirama Rao.— అవి వదంతులు మాత్రమే! cement factory కి permission ఇచ్చారు.

Sri T. Nagi Reddi :—ఆంధ్రదేశంలో పరిశ్రమలు అవసరమని అంగీకరిస్తూ ఉన్నటువంటి ప్రభుత్వం, దాన్నిగురించి పరిశీలనజరిపి అవసరమైనటువంటి తక్షణచర్యలను semi-finished goods గా కాని, finished goods గా కాని మార్చుటకు అట్టివిధానం అవలంబించడానికి ఎంతకాలంపడుతుంది? అవసరమైన చర్యతీసుకొనుటకు ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభిస్తుంది అని ప్రశ్నిస్తున్నాను?

The Hon. Sri S. B P. Pattabhirama Rao — ఆంధ్రదేశం పారిశ్రామికంగా అభివృద్ధికావాలని ప్రభుత్వానికి అభిప్రాయం ఉంది. దానికి తగినప్రయత్నం చేస్తుంది. Routine type లో delays ఉంటాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయంవారిని ఈ విషయంలో పరిశోధనచేయుటకుకోరి పంపినసంగతి మీకు తెలిసేయుంటుంది. ఈ విషయంలో ఆంధ్రప్రభుత్వం ఎంత anxious గా ఉన్నదో, ఎంత ఆందోళనపడుతోందో మీకు తెలిసే యుంటుంది. Industrial development కావాలంటే పరిశోధనచేసి ఎక్కడ ఏవిధమైన పరిశ్రమలుపెట్టుటకు అవకాశం ఉంటుందో పరిశీలనచేయాలని Director of

28th May 1954]

Industries, Registrar of Co-operative Societies మొదలైనవారిని నియమించారు. Industrial Development కోసం Director of Industries ను వేశాం. వారు పరిశీలన చేస్తున్నారు ఏవి ముందు పెట్టుటకు వీలుంటుందో, ఒక plan తయారుచేయవలసియుంటుంది. మనరాష్ట్రంవచ్చి 7 మాసాలైంది ఇంతస్వల్ప కాలంలోనే ఈ ప్రయత్నాలు జరుగుచున్నవి.

Sri K Varadachari — ఈ iron ore విషయంలో ఏ ప్రాంతంలోనైనా prospecting చేసినవారు private businessmen ఇదివరలో prospecting చేయుటకు licence కోసం applicationలు వచ్చినవా ?

The Hon Sri S B P Pattabhirama Rao — Iron ore విషయంలో explore చేస్తున్నారు కాని steel plant విషయంలో ఏమీ రాలేదు.

INVESTIGATION OF THE RIGHT CHANNEL OF THE NANDIKONDA PROJECT

*658 Q.— Sri G. Yellamanda Reddi :— Will the Hon.the Deputy Chief Minister be pleased to state:

(*a*) whether there is any representation to the Government that the detailed investigation of the right channel of the Nandikonda Project was not made in accordance with the report of the Khosla Committee; and

(*b*) if so, the action taken thereupon?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(*a*) The answer is in the affirmative.

(*b*) The matter is under consideration.

Sri G. Yellamanda Reddi — అధ్యక్షా! నందికొండ project ఈ పంచవర్ష ప్రణాళికలో లేదని కేంద్రమంత్రిగారు చెప్పారు. ఎందుచేత include చేయ లేదో మంత్రిగారు చెబుతారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— అది ఢిల్లీలో మంత్రిగారుచెబితే నేను ఎట్లా statement ఇవ్వగలను. వారేమిచెప్పారో నేనుకూడా పత్రికలలోనే చదివాను. నాకు తత్సంబంధమైన వార్తలు ఏమీరాలేదు.

Sri M. Hanumantha Rao :— మంత్రిగారు పత్రికలలోచదివామన్నారు. ఇది ఇంత తేలికగా తీసివేయవలసినప్రశ్న కాదు. ఢిల్లీలో ఆంధ్ర పార్లమెంటుసభ్యులు కూడ

[28th May 1954

చేస్తున్నారు. వారు తుంగభద్రా High Level Channel తీసుకోమంటే ఆదాయం రాదు కనుక తీసుకోమనే ధోరణిలో ఢిల్లీ ప్రభుత్వం move అవుతూవుంది. ఈ ప్రమాదం ఉన్నప్పుడు ఆంధ్రగవర్నమెంటు ఒత్తిడి తీసుకువస్తేతప్ప ఏమీచర్యతీసుకోనేటట్లులేరు ఈ పరిస్థితులు గమనించి వెంటనే representations ఈ project ను పంచవర్ష ప్రణాళికలో చేర్చేటట్లు చేస్తారా ?

The Hon Sri N Sanjeeva Reddi — ఎప్పటికప్పుడు representations వెడుతూనేయున్నవి. Degree of ఒత్తిడిలో భేద అభిప్రాయం ఉండవచ్చు. నేను వెడితే ఉపయోగం ఉంటుందంటే నాకు పోవుటకు ఆక్షేపణ లేదు.

Sri M Hanumantha Rao: — ఈపరిస్థితులను గమనించి ఆంధ్రప్రభుత్వం వెంటనే కేంద్రప్రభుత్వానికి reference చేసి ఈ project లను చేర్చుటకు ఏర్పాటు చేస్తుందా ?

The Hon Sri N. Sanjeeva Reddi — ఇప్పటికి అప్పుడే జరిగినాయి, reference చేయడంజరిగింది. ఇది గౌరవనీయులగు సభ్యులకు తెలుసు. చేసిన ఒత్తిడిచాల దన్నారు. ఎంత ఒత్తిడిచేయవలెనో అంత ఒత్తిడిచేస్తారు. Degree of ఒత్తిడి చాల లేదేమో ? నేను స్వయంగావెళ్లుటవల్ల ఉపయోగం ఉంటే నేనేపోతాను. అందుకు ఆక్షేపణ లేదు.

Sri G. Latchanna — మేము పత్రికలలో వార్తలుచూస్తున్నాము. దానికి మేముఏమి జవాబుచెప్పగలమనిమంత్రిగారు అన్నారు. అటువంటిభావముతోనే ప్రభుత్వం ఏమీ నిమిత్తంలేని ఒక పాలిసీలో ఉందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— లచ్చన్నగారు మంత్రిగా ఉండేటప్పుడు అలా ఉండేది.

Sri T. Nagi Reddi — ఆంధ్రదేశంలోని ప్రాజెక్టులకు వచ్చేటప్పటికి సెంట్రలు గవర్నమెంటుకు ఒక నిదానము వస్తున్నట్లు ఉంది. అక్కడఉండే సభ్యులంతా కాంగ్రెసు గాని, కమ్యూనిస్టుపార్టీగాని మరి ఏ ఇతరపార్టీగాని ఐక్యంగా ఒత్తిడిచేసినపుడే దానినిగురించి తగిన సమాధానం ఇస్తారనిచెప్పి అందరిద్వారా వచ్చినవార్తలు కాబట్టి ఆంధ్రప్రభుత్వం వారు నేరుగావెళ్లిఅయినాసరే, ఒత్తిడివల్లనైనాసరే, ఆంధ్రరాష్ట్రానికి అన్యాయము జరుగకుండా చూడవలసియున్నది. అందుకు ఒత్తిడిచేసి అన్నిపద్ధతులలో తగువైన చర్యతీసుకొంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— హనుమంతరావుగారు చెప్పిందే తిరుగచెప్పారు. ఆ సమాధానమే దీనికి సరిపోతుంది. ఏవిధముగ ఒత్తిడిచేయవలెనో దానిని ప్రభుత్వానికి వదలిపేయవలసినదిగా కోరుతూ ఉన్నాను.

28th May 1954]

Sri M. Narayanaswamı — అధ్యక్షా! ఈ నందికొండ ప్రాజెక్టువిషయంలో మొదటినుంచి ఆంధ్రప్రభుత్వం ఒకవిధమైన సవతితల్లి ప్రేమచూపుతూ ఆలస్యంచేసింది. అందువల్ల ఈ ప్రాజెక్టుకావలెననికోరుతూ ఒక detailed report పంపలేదా లేక పంపుతుందా అని అడుగుతున్నాను.

The Hon. Srı N. Sanjeeva Reedı :— I have no answer.

EXPENDITURE UNDER FUEL AND LUBRICANTS IN THE ANDHRA POWER SYSTEM

*661 Q :— Srı K. Krıshna Rao :— Wıll the Hon. the Deputy Chıef Mınıster be pleased to state

(a) the specıal reasons for the ıncrease of expendıture under fuel and lubricants in the Andhra Power System, between 1950-5I and 1951-52 of Rs. 5·79 Lakhs, while the number of unıts generated ıncreased by 11·19 mıllıon, whıle between 1949-50 and 1950-51 ıncrease ın the number of unıts generated by 6·192 mıllıons unıts resulted in an ıncrease ın expendıture under fuel and lubrıcants of Rs. 0·98 lakhs; and

(b) the correspondıng figures of expendıture under fuel and lubrıcants ın the Andhra Power System durıng 1952-53 and the number of unıts generated in the saıd year ?

The Hon. Srı N. Sanjeeva Reddı :—

(a) During 1949-50 large quantıty of coal purchased from Bengal Collierıes at high prices was used and so the cost of fuel and lubricants durıng 1949-50 ıs not quıte representative for comparison with other years.

(b) During 1952-53 ın the Andhra Power System the expenditure under fuel and lubrıcants was Rs. 25,76,394/- and the number of units generated was 68,610,092.

Sri K. Krishna Rao :— ఇక్కడ ఎక్కువఖర్చు అవుతుంది. దానిని తగ్గించ దానికి ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటుంది? Fuel charges తగ్గించి consumer చార్జీలను తగ్గించుటకు ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటుంది?

The Hon Sri N. Sanjeeva Reddı :— కలకత్తాలో coal దొరకనందున ఖర్చు ఎక్కువఅయింది. ఇపుడు డీసిల్ ఇంజన్లు ఉపయోగించడం చాలతక్కువ. ఖర్చునుబట్టే చార్జీలు ఉంటవి.

[28th May 1954

Sri. K Krishna Rao .— ఆంధ్రలో ఉండే oils, ఈ lubricant fuel purposes కు ఉపయోగపడుటకు పరిశోధనలు అనంతపూరు ఆయిల్ టెక్నాలజీ స్కూలు ద్వారాగాని, ఆంధ్రయూనివర్సిటిద్వారా గాని జరిపించారా ? ఇతరదేశాలనుండి oils కొనడం వల్ల ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి.

The Hon Sri N Sanjeeva Reddi ·— ఈ ఆయిల్సు దేశములో అన్ని రాష్ట్రాలు కొనవలసియున్నది. ఈవిషయంలో research పనులు అఖిలభారత ప్రభుత్వం చేయవలెను. Research work ఏమైనా చేస్తున్నారో లేదో తెలియదు.

Sri B Sankarayya — బొగ్గువాడినందువల్ల ఖర్చుతక్కువ అవుతుంది అన్నారు. అయితే నెల్లూరు థర్మల్ స్టేషనులో ఇప్పటికీ ఆయిలు ఎందుకు వాడుతున్నారు ?

The Hon N Sanjeeva Reddi — పనులు రకరకంగా ఉంటాయి. Oil, coal circumstances ప్రకారం వాడుతూ ఉన్నాము. Electric power వచ్చిన తరువాత క్రమేణ oil ఉపయోగం తగ్గుతుంది.

AGRICULTURAL LOANS IN ANANTAPUR DISTRICT

*662 Q.— Sri T. Lakshminarayana Reddi :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state the reasons for stopping payment of Agricultural loans in the months of September, October, and November, 1953 in Anantapur District ?

The Hon. Sri K. Koti Reddi :—

Amount of Rs. 1,32,600 under the Land Improvement Loans Act and Rs. 40,610 for the purchase of seed and manure were disbursed in September, 1953.

No disbursement of the loans could be made in the months of October, 1953 and November, 1953, on account of the late communication of orders distributing loan allotments by the Board of Revenue for the reasons given below :—

1. The printed copy of the orders sanctioning the allotments was received by the Board of Revenue from the Residuary State only in the middle of October.

2. The Board of Revenue had then to address the Government for details of allotments under the various sub-heads, as only a lump sum provision was made by the composite State Government, but in order not to hold up action in the district in the meanwhile, the Board distributed allotments provisionally among various districts in its proceedings dated 24-11-1953.

Land Improvement Act క్రింద ఒకలక్ష ముప్పైమూడు వేల ఆరువందలు (1,33,600) మంజూరుచేసి, సెప్టెంబరునెలలో 40,610 రూపాయలు ఇచ్చాము. అక్టోబరు, నవంబరు మాసాలలో ఏమి ఇవ్వలేదు. అలాటుమెంటువేస్తూ కలెక్టరుకు ఆలస్యంగా పంపినందున distribute చేయడానికి వీలులేకపోయింది.

Sri T. Lakshminarayana Reddi — ఈ అప్పులు గ్రామాలలోని రైతుల అభివృద్ధికి చాలా ముఖ్యమైనవి. ఈ అప్పులన్నీ ప్రభుత్వం మంజూరుచేసినతరువాత గూడ, సకాలములో రైతులు కోరినప్పుడు యివ్వనందున, వాళ్లు భూములను అమ్ముకోవటం జరుగుచున్నది. ఇది అభివృద్ధిప్రణాళికలకు చాలా అంతరాయం. కాబట్టి కాలయాపన లేకుండా, సకాలములో ఈ అప్పులను రైతులకు యిప్పించే అవకాశం కలిగించాలని కోరుతున్నాను.

The Hon Sri K Koti Reddi —ఆ విధంగా చేయవలసినదే. ఆంధ్రరాష్ట్రము ఏర్పడినప్పుడు రెవిన్యూబోర్డువారి అలాట్‌మెంటులో వీటినిగురించి కొంత ఆలస్యం అయింది. ఈ ఆలస్యానికి ఆ డిపార్టుమెంటువారు చాలా explanation యిచ్చారు. న్యాయంగా సకాలములో రైతులకు loans యివ్వవలసిందే. అట్లా యివ్వనందువల్ల రైతులు యిబ్బంది పడేమాట వాస్తవమే.

Sri S Narayanappa — గడచినసంవత్సరంలో అకాలములో వర్షములు పడినందున పంటలు సరిగాపండలేదు. ఇందువల్ల రైతులు చెల్లించవలసిన అప్పులను చెల్లించలేక పోతున్నారు. కాబట్టి వారు చెల్లించే కంతులను యీ సంవత్సరమునకు వాయిదా యిప్పించాలని కోరుతున్నాను.

The Hon Sri K Koti Reddi — ఇది జనరల్ question; ఈ ప్రశ్నతో సంబంధములేదు. ఒకటికి రెండుసార్లు యీ విషయంలో జిల్లాకలెక్టర్ల యొక్క అభిప్రాయాలను అడిగినాము. ఒకప్పుడు జిల్లాకలెక్టర్లను యిక్కడకు పిలిపించి ఒక conference చేశాము. దాంట్లో ఈ విషయాలన్నీ ఆలోచించాము. Land revenue ఒక వాయిదా loan postpone చేయటము రాయచోటితాలూకాలో తప్ప, మరెక్కడా చేయలేదు. మళ్లా ఒకనెల క్రింద జిల్లాకలెక్టర్లను ఈ విషయాన్నిగురించి అడిగాము. దానిమీద కలెక్టర్లు అభిప్రాయమిచ్చారు. అనంతపురంజిల్లాలోని కదిరితాలూకాలో తప్ప, తక్కినజిల్లాలలో postpone చేయవలసిన అవసరంలేదని వారు reports యిచ్చారు. కాని ఈ విషయాల్లో ప్రజలకూ, జిల్లాకలెక్టర్లకు అభిప్రాయభేదాలు వుండవచ్చును. ఆ జిల్లాలలో త్వరలోనే నేను పర్యటించదలచుకున్నాను. ఈలోపుగా loans వసూలుచేసేవిషయంలో force వుపయోగించవద్దని కలక్టర్లకు సలహాలుయిచ్చాము. Collections ఎక్కువగా జరగటంలేదు. ఇటువంటివన్నీ విచారణచేసి postpone చేయటమా, లేదా? అని విషయం తెలుసుకుంటాము.

Sri P. Gunnayya :— ఈ అప్పులు పల్లెగ్రామాలలోని రైతులకు చాలా అవసరమైనటువంటివి అటువంటప్పుడు రు. 300 లో రు. 500 లో ప్రభుత్వంవారు అప్పులు యిస్తున్నారు. రైతులు, ఎద్దులు, బండ్లుకొనటానికి చాలా యిబ్బందిపడుతున్నారు. వాట్ల ఖరీదులు చాలా ఎక్కువగావున్నవి. అందువల్ల ప్రభుత్వంవారిచ్చే అప్పు మొత్తం చాలటంలేదు. ఈ అప్పు మొత్తములను హెచ్చుచేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

The Hon. Sri K Koti Reddi :— దురదృష్టవశాత్తు మనయొక్క ఆర్థిక స్థితి చాలా లోటుగావుంది. ఇప్పుడు యిచ్చినంతవరకైనా యివ్వగలమా? లేదా? అని ఆలోచిస్తున్నాము. ప్రభుత్వమునకు మీరంతా ఆర్థికస్తోమతు కలిగేటట్లు సహకరించాలి. ఇప్పుడు యిచ్చినమొత్తం వసూలు అయితే, ఆ మొత్తములనే తిరిగి రైతులకు యివ్వడానికి వీలు అయ్యేది. పైగా వర్షాలు బాగా పడినవి. పంటలుగూడా బాగానే పండినవి. అందువల్ల యీ loans వసూలు అవుతవనే ఆశపడ్డాం. ఐతే loans యీ పరిస్థితులలో ఎక్కువగా collection కావటంలేదు. ఇటువంటిసందర్భంలో హెచ్చుసహాయం చేయలేము. ప్రభుత్వం చేయకలిగినంతవరకు చేయటానికి ప్రయత్నంచేస్తుంది. దీనిమీద బిల్లు discussion కు వచ్చినప్పుడు మీరంతా సంతోషపూర్వకంగా ఒప్పుకొని రెవిన్యూ income వృద్ధిచేస్తే చిన్నరైతులకు సహాయంచేయటానికి సిద్ధంగావున్నాం.

*663 Q:— Sri G. Rama Rao:— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether it is a fact that the Harijan and Muslim members of the Nibhanupudi (Gudivada Taluk) Credit Cooperative Society, represented to the Government regarding the defalcation and fraud committed by the President, V. Lakshmaiah in the year 1952, of the Bank amounts:

(b) if so, the action taken thereon; and

(c) the amount overdue to the bank at present and the defaulters and in what way they are related to the present Secretary of the Society.

The Hon. Sri D. Sanjivayya:—

(a) Yes, Sir. There was a petition by one Sri Dasari Dandu, a Harijan member and panchayatdar of the Society to the Registrar on 18-1-1952, in which it was alleged that the President of the Society Sri V. Lakshmaiah and other Panchayatdars disbursed to members in whom they were interested money borrowed from the Kistna Cooperative Central Bank Ltd., Machilipatnam.

28th May 1954]

(b) The Co-operative Sub-Registrar (General duty), Machilipatnam, examined the petitioner and enquired into the petition. The petitioner denied having put in any such petition and it was reported to be a forged one. It was also reported that loans to an extent of Rs 14,000/- were given to the near relatives of the President and that the amounts were recovered in full subsequently. Certain other defects that existed in the working of the society were rectified by the Executive Officer of the Central Bank. The Panchayat of the Society was also reconstituted on 5-4-1953. Sri V. Lakshmaiah is not now the President of the Society but is the Secretary.

(c) Amount overdue to the Kistna Cooperative Central Bank from the Nibhanupudi Cooperative Credit Society ... Rs. 6,007- 0-0

Amount overdue fron members to the Society ... Rs. 8,523-13-0

The overdue amount from members relates to 30 loans: of these, 8 loans amounting to Rs. 5,875/- are reported to be due by the near relationship which is as follows:—

Name of the Member	Relationship with the Secratrry	Amount overdue Rs
1. Sri K. Anjaiah	Father-in-law	1,000/-
2. Sri G. Anjaiah	Brother-in-law	1,075/-
3. Sri G. Peddaiah	Brother-in-law	800/-
4. Sri V. Kotaiah	Father	1,000/-
5. Sri V. Koteswara Rao	Brother	1,000/-
6. Sri V. Manikyamma	Wife	500/-
7. Sri G. Nancharaiah	Nephew	200/-
8. Sri S. Narayanamma	Sister	300/.
		5,875

Sri G. Rama Rao :— ప్రెసిడెంట్ గారు 14 వేల రూపాయలు తీసుకున్నారనీ, తరువాత యింకా దగ్గరబంధువులకు రు. 5,875లు యిప్పించాడనీ, మొత్తం రు. 19,870లు దగ్గరబంధువులకు యిచ్చి ఒక పెద్ద bus కొన్నాడని, bus service నడుపుతున్నాడని ఈ ప్రభుత్వానికికూడ తెలుసును. పిటీషనులుకూడ పెట్టారు. ఇంత grave mistake చేసినటువంటివారిని ప్రెసిడెంటునుండి తప్పించి, సెక్రటరీగా ఎందుకువేశారు? దీనివల్ల ప్రమాదం ఏమీలేదా?

[28th May 1954

The Hon Sri D Sanjivayya :— పిటీషనులు పెట్టారన్నారు పిటిషన్ పెట్టినవారు, "మాదిగాదు, ఫోర్జరీ" అన్నారు. Bus కొని నడుపుతున్నాడన్న విషయం ప్రభుత్వమునకు తెలియదు. వచ్చిన పిటీషనులుమాత్రం ఫోర్జరీవని చెప్పారు.

Sri K. Rajagopala Rao — మంత్రిగారు, అవి ఫోర్జరీ పిటీషనులని చెప్పారు. Public concern కు సంబంధించిన డబ్బును, తన family లోని వారందరికీ యిచ్చినట్లుగా, తెలుస్తున్నది. ఈ విధంగా డబ్బును దుర్వినియోగపరుస్తున్నందుకు, ఎందుకు supersede చేయ కూడదు ?

The Hon. Sri D Sanjivayya — Anonymous పిటీషనులు వచ్చినవి వాటిని enquire చేశాం. ఎవరి పేరులో ఈ పిటీషనులు పెట్టబడ్డవో, ఆమనిషి నేను పెట్టలేదు. 'ఫోర్జరీవి' ((forgery) అని చెప్పారు. తరువాత, బంధువులకు అప్పులిచ్చాడని చెప్పారు. ఇది కో ఆపరేటివ్ సొసైటీ అయినప్పుడు sister member కాకూడదా ? wife member కాకూడదా ? వుండకూడదని, చట్టరీత్యా అభ్యంతరం ఏమీలేదే ? ఇంత కంటే, ప్రత్యేకమైనవి ఏమైనావుండి, House కు తీసుకొనివస్తే తగినచర్య తీసుకుంటాము.

Sri T Nagi Reddi — ఆ answer లో ఉన్నటువంటి విషయాలనుబట్టి చూచినా ఆయన Secretary గా ఉండడానికి అర్హుడు కాదని కన్పిస్తున్నది. పోనీ petition అనేటటువంటిది forged అన్నారు. Petition forged అని మీరు వ్రాసినా, ఆ matter నిజమే అనుకొంటాను. అయినప్పటికి అతను Secretary ఎట్లా అయినాడు, అది ఎట్లా ఒప్పుకొన్నారు ?

The Hon. Sri D Sanjivayya .— ఇప్పుడు ఈ petition లో 14 వేల overdues ఉన్నదన్నారు. అదంతాకూడ recover చేశారు. తరువాతకూడ కొన్ని సంఘటనలు జరిగాయి. వాటివిషయంలో చర్యతీసుకొంటారు. ఈ విషయంలో సందేహాండుండవలసిన పనిలేదు.

Sri T. Nagi Reddi :— నా ప్రశ్నకు సమాధానంరాలేదు. నేను అడిగింది ఏమిటంటే; Subsequent గా ఆ మొత్తమును తీర్చారా లేదా అనికాదు. మీదాంట్లో ఉన్నటువంటి లెక్కలప్రకారం అతను కొన్ని duties ను సక్రమంగా నిర్వర్తించలేదని అటువంటి అతను ప్రెసిడెంటునుంచి తీసివేసినతరువాత సెక్రటరీగా సరిగా పనిచేస్తాడనే నమ్మకం ప్రభుత్వానికి ఉన్నదా ?

The Hon. Sri. D. Sanjivayya :— అతనిని సెక్రటరీగాచేయడానికి ఆ విషయంలో ప్రభుత్వానికి ఎంతబాధ్యత ఉన్నదీ, అదికూడ విచారించి ప్రభుత్వానికి ఇందులో బాధ్యత ఉన్నదా, లేదా అనేదికూడ విచారణజరిపి తగినచర్యతీసుకొంటాము.

28th May 1954]

Sri Pragada Kotaiah — అధ్యక్షా! సంఘములో కనిపిస్తున్నా, దాన్ని reconstitute చేయడానికి ప్రభుత్వము ప్రయి దురదృష్టవశాత్తు ఆయనకు ఉన్నటువంటి పలుకుబడిచే సెక్రటరీగా టప్పుడు బోర్డును supersede చేయుటకు ప్రభుత్వము ఎందుకు ప్రయత్నించకూడదు?

The Hon. Sri D. Sanjivayya — అది నిజమే మీరు వేసినటువంటి ప్రశ్న నాగిరెడ్డిగారి ప్రశ్నకు ఒకవిధంగా సమాధానంగా ఉన్నది ప్రభుత్వానికి ఇందులో ఎంత బాధ్యత ఉన్నదో విచారించి చర్యతీసుకొంటాము. ఈ సంఘ సభ్యసమావేశంలో ఆయనకు ఉన్న పలుకుబడినిబట్టి అతను ప్రెసిడెంటుగాను సెక్రటరీగాను రావడానికి అవకాశ మున్నది కాని supersede చేయడానికి కారణాలున్నట్లయితే తప్పకుండా ఆవిధంగా చేస్తాము.

Sri Pillalamarri Venkateswarlu — అధ్యక్షా, ఈ ప్రెసిడెంటు దాదాపు 6 వేలరూపాయలు తనబంధువులకు పంచిపెట్టినా, అతనిమీద చర్యతీసుకోకుండా మరల ఆ సొసైటీని re-constitute చేయడంవల్ల అతను సెక్రటరీగా రావడం జరిగిందని ప్రభుత్వానికి తెలుసునా, అటువంటిపరిస్థితి ఎందుకు వచ్చింది?

The Hon Sri D. Sanjivayya — ఈ ప్రత్యేకమైనటువంటి Society Central Bank నుంచి 50 వేలరూపాయలు అప్పుతీసుకొని దానిని పంచిపెట్టారు. దురదృష్టవశాత్తు వారి members కే ఒక 5 వేలరూపాయలుపోవడం సంభవించింది దీనికిగాను ఇంత అభ్యంతరం ఎందుకో తెలియడంలేదు.

Sri Pillalamarri Venkateswarlu — ఈ విషయంలో తమకు interest లేదనుకొంటే సూటిగా సమాధానం ఎందుకుచెప్పకూడదు. అలాంటి President ను ఎందుకు continue చేశారు. అతను సెక్రటరీగా నిలబడడానికి వీలులేకుండా ఎందుకు చేయలేదు? దీనికి సమాధానంచెప్పుటకు బదులు 50 వేలు పంచిపెడితే ఒక 5 వేలు వారికి పోయిందని, దానిలో తప్పేముందని ఉపన్యాసము దేనికి?

The Hon. Sri D. Sanjivayya — నాకుకూడ ఇందులో కొంత interest ఉన్నది, అనగా ఈ సహకారసంఘాలు సక్రమంగా నడవాలనే interest ఉన్నది. అందుకని ఈ విషయాన్ని తప్పకుండా మరొకసారి పరిశీలించి ఏదైనా చర్యతీసుకోవడానికి అవకాశం ఉంటే తప్పకుండా తీసుకొంటాము.

RURAL INDUSTRIALISATION SCHEME IN NELLORE DISTRICT

664* Q—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state:

(a) the stage at which the scheme of rural industrialisation sanctioned in G. O. Ms. No. 39, dated 17-1-51 stands in Nellore District and its extension to other districts; and

(b) the plans for expansion of activities in the scheme in Nellore District for 1954-55?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:

(a) The Scheme was started on 1-7-1951 and it is in progress. Its continuance was last sanctioned upto 31-3-1954 and the question of its further continuance is under consideration.

(b) There are at present no plans for expansion of activities under the scheme in Nellore for 1954-55.

(a) 1-7-51 న ఈ స్కీము మొట్టమొదట ప్రారంభింపబడింది. 31-3-54 వరకు ఆ స్కీము continue చేయబడింది. ఇకముందు కొంతకాలము దాన్ని continue చేసే విషయము పరిశీలనలో ఉన్నది. ఎంతకాలము అనేదే సమస్య.

(b) 1954-55 సంవత్సరం నెల్లూరుజిల్లాలో ఈ స్కీముక్రింద expansion of activities కు ప్రస్తుతం ప్రత్యేకమైనటువంటి plans ఏమి లేవు.

Sri K. Krishna Rao — అసలు ఈ స్కీము ఒక నెల్లూరు తాలూకాలో మాత్రమే ఉన్నది. అసలు రాష్ట్రం మొత్తంమీద ప్రతిజిల్లాలోను, ప్రతితాలూకాలోను కాటేజిఇండస్ట్రీస్ను develop చేయడానికి తగినటువంటి శ్రద్ధతీసుకోవాలని ప్రభుత్వము మొట్టమొదట నిర్ణయించింది. ఇప్పుడు దాన్ని extend చేయకపోవడమే కాకుండా, ఉన్న తాలూకాలోకూడ ఉంచాలా లేదా అన్నదే ఆలోచనలో ఉన్నదంటున్నారు. అయితే rural industries ను, cottage industries ను develop చేయకూడదని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యమా?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:—Rural industries, cottage industries సక్రమమైన పద్ధతిలో నడవాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము. అయితే ఈ స్కీము experimental measure గా మాత్రమే 1952 సం. లో నెల్లూరులో 2 తాలూకాలలో పెట్టారు. విశ్వేశ్వరయ్య స్కీముప్రకారం 15 నుంచి 20 వేల జనాభాగల ప్రదేశాలుకల ఒక గ్రూపుగాచేసి small industries ను ఏర్పాటు చేయవలెనని ఉన్నది. దానికోసమని ఒకకమిటీ ఏర్పాటుచేయబడినది. విశ్వేశ్వరయ్య most competent businessman and leader available in the locality. అతన్ని అందుకని నియమించారు. ఆ scheme ప్రకారం నెల్లూరులో ప్రారంభించబడినది. అయితే, వాటి విషయంలో ఎందుకు ముందుకుపోవడానికి వీలులేకుండా ఉన్నదనేందుకు Director of Industries ఇచ్చిన report చదివితే తెలుస్తుంది. చదువుతున్నాను.

28th May 1954]

Sir, Sri M. Visweswarayya's rural industrialisation scheme was introduced simultaneously in two taluks of Nellore district. The scheme aims at the intensive development of small scale or rural industries. It provides for the formation of village group units for every 15 to 20 villages with a population of 10,000 to 20,000 and the constitution of village group committees for these units composed of the most competent businessmen and leaders available in the area. These committees will be advised and guided by Government agents in the discharge of their functions. The Director of Industries has suggested that the scheme may be discontinued as it has not achieved its purpose, namely, enlisting the co-operation of the local population for the intensive development of the small scale rural industries in the area. He has stated that the village group committees which are expected to take the initiative, have not been evincing any interest in spite of his best efforts and that in the circumstances no useful purpose will be served by the continuance of the scheme. He has also one of the items of work to be done under the National Extension Service Scheme. It will be implemented in all the districts. There is no need to continue this scheme.

కనుక extend చేయడానికి వీలున్నప్పటికి మైసూరుప్రాంతములో ఇది ఎలా చేస్తున్నారో వాటినిగురించి reports వినవస్తున్నాయి. కాబట్టి ఆవిధంగానే ఇక్కడకూడ చేయడానికి అవకాశమున్నదా చూడవలసిందని చెప్పాము.

LAND DISAFFORESTED IN NELLORE DISTRICT

*665 Q:— Sri S. Vemaiah:— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state the extent of land disafforested in 1949-50, 1950-51, 1951-52, and 1952-53 in Nellore District for the purpose of cultivation?

The Hon. Sri P. Thimma Reddi:—

An area of 315 acres of reserved forest in Nellore District was disreserved in 1951-52. No other lands were disreserved in 1949-50, 1950-51 and 1952-53.

అధ్యక్షా! నెల్లూరుజిల్లాలో 1951-52 వ సంవత్సరంలో 315 ఎకరాలు reserve forest నుండి ప్రత్యేకించబడి సాగుకు ఇవ్వబడినవి. 1949-50, 1950-51, 1952-53 సంవత్సరాలలో ఏమిన్ని reserve forest నుండి ప్రత్యేకించబడలేదు.

Sri S. Vemaiah:— ఈ 315 ఎకరాలు ఏయే గ్రామాలలో disafforest చేశారు. ఇవి ఏవైనా పట్టాలకు ఇచ్చారా లేక బీడుగా ఉన్నయా?

[28th May 1954

The Hon Sri P. Thimma Reddi — కావలితాలూకా రుద్రవరంకోటలో 90 మందికిపైగా ఇది సాగుకు ఇవ్వబడినది.

DEVELOPMENT OF NARSAPUR PORT

*666 Q.— Sri K. Krishna Rao.— Will the Hon. the Deputy Chief Minister be pleased to state.—

(a) whether the Government have received a representation from the public of Narsapur, West Godavari District requesting construction of a Jetty and a Key wall on the mouth of the Godavari and for taking early steps to develop Narsapur as an inland port for ocean going steamers; and

(b) if so, the steps taken thereon?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

Clauses (a) & (b)

Representations have been received from certain M. L. As for making certain improvements to the Narasapur Port. The Government have, after examination, considered that no costly improvements can be undertaken without a marine survey of the sea approaches and full study of the physical problems likely to be confronted at the port.

The question of construction of a wharf at the Port is under consideration.

Sri K Krishna Rao — అధ్యక్షా! ఇక్కడ ఉన్నటువంటి industrial facilities బట్టి తరువాత ఇది ఒక inland sea గా దాదాపు కలకత్తా ఏవిధంగా అయితే Bay of Bengal లోనికి జొచ్చుకొని పోయిందో ఆవిధంగా ఇక్కడకూడ ఉండి industrial facilities ఉంటున్న పరిస్థితినిబట్టి దీనిని ఒక inland port గా develop చేయడానికి ఎందుకు ప్రభుత్వము ప్రయత్నించడం లేదు? ఈ విషయంలో ప్రభుత్వము ఎందుకు విముఖత చూపుచున్నదో చెప్పగలరా?

The Hon. Sri N. Sanjeeva Reddi — విముఖత చూపిస్తున్నారనేది వారి assumption. తరువాత State port అవసరం విషయంగురించి examine చేశారు. నర్సాపూరు పోర్టును major port గా develop చేయడానికి possibilities ఉండవచ్చు లేక intermediate port గా develop చేయవచ్చు. It depends upon the amount we are going to spend. దీనిని examine చేశారు. రిపోర్టుకూడ పంపించారు. ఎన్నోలక్షలు ఖర్చు పెట్టవలసియుంటుంది.

Sri V. Srikrishna — ఈమధ్య Port Officers యీ రిపోర్టును పరిశీలించిన తరువాత ఎందుకు revive చేయకూడదని తాకీదులు వచ్చినవి ఇప్పుడు మన ఆంధ్రదేశములో మద్రాసునుంచి యిక్కడిదాకా చూస్తే మనకు సరియైనపోర్టు ఒకటికూడ లేనప్పుడు యీ పోర్టుకు కనీసము approach roads వగైరా అయినను వేయటానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తుందా?

The Hon Sri N Sanjeeva Reddi — ఆ ప్రయత్నముచేయటానికి తగినంత డబ్బు కావలసివుంటుంది. ఈ గోదావరివశిష్టబ్రాంచి ఒకటి పడుతున్నది ఈ river కు చేరువవున్న రోడ్లు అన్ని అప్పుడప్పుడు చిన్నచిన్నరిపేర్లు చేయవలసివస్తుంటుంది. ఇలాంటి మైనరురిపేర్లు చేస్తూవుంటే, డబ్బు ఎంతకావాలో ఆలోచించండి. ఈ విషయము examine చేస్తున్నారు. దానికి feasibility వుంటే, ఒక చిన్న State port గా చేయటానికి ప్రభుత్వము ప్రయత్నంచేస్తుంది.

Sri K. Krishna Rao — Government of India వారికి యిది ఒక major port గా develop చేయటానికి తగిన అవకాశాలున్నవని ప్రభుత్వము ఏమైనా వ్రాసిందా? వ్రాస్తే ఇండియాప్రభుత్వం ఏమని వ్రాసింది?

The Hon. Sri N. Sanjeeva Reddi :— అలాంటి అవకాశాలున్నవని కేంద్రప్రభుత్వానికి యిటువంటి చిన్నపోర్టులు యింకా అనేకచోట్లలో వున్నందున వ్రాయలేదు. నర్సాపురంపోర్టు ఒకటేగాదు యింకా ఎన్నో వున్నవి. ఈవిషయము examine చేస్తున్నాము. కాని కలకత్తా అంత పెద్ద port చేయమని మాత్రం యీ ప్రభుత్వము వ్రాయలేదు.

Sri P Syamasundara Rao:— ఈ నరసాపురం port develop చేస్తే ఆంధ్రదేశంలోని మిగతా రేవులకంటే (ఉ:— బందరు, కాకినాడ మొll నవి) తక్కువ ఖర్చులతోనే ఉత్తమమైన ఓడరేవు అవుతుందని ప్రభుత్వం గుర్తిస్తుందా? కాబట్టి కనీసం key wall కట్టేందుకు అయినా ఎంత ఖర్చు అవుతుందో ప్రభుత్వం చెప్పగలదా?

The Hon. Sri N. Sanjeeva Reddi :— శ్యామసుందర రావుగారు చెప్పింది నిజమే. కాని మనము ఎక్కువడబ్బు ఖర్చుచేస్తే ఎక్కువ పెద్ద port గా తయారు చేసుకోవచ్చు. Wharfs కట్టటానికి ఎంత అవుతుంది అంటే దానివివరాలు కావాలంటే, వేరే ప్రశ్న వేస్తే, details అన్నీకూడా తెప్పించి చెబుతాను.

[28th May 1954

ESTATE STAFF TAKEN TO TALUK OFFICES OF NELLORE DISTRICT

*667 Q:— Sri S. Kasi Reddy.— Will the Hon. the Minister for Land Revenue be pleased to state.

(a) whether it is a fact that the clerks in the Taluk offices of Nellore District taken from the estate staff after estates were taken over by the Government, are either retrenched or about to be retrenched; and

(b) if so, why?

The Hon. Sri K. Koti Reddi:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

PROTECTED WATER SUPPLY SCHEME IN PENUKONDA

*668 Q:— Sri T. Lakshminarayana Reddi:— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state whether there is any proposal to take up Penukonda Protected Water Suppply Scheme in 1954?

The Hon. Sri D. Sanjivayya:—

Yes. The investigation of the scheme has been completed. The question of sanctioning the preparation of detailed plans and estimates is now under consideration. The execution of the scheme will be taken up after the detailed plans and estimates are prepared and sanctioned by the Government.

LOANS UNDER THE MADRAS COTTAGE INDUSTRIES LOANS AND SUBSIDY RULES, 1948

*669 Q:— Sri K. Krishna Rao:— Will the Hon. the Minister for Education and Industries be pleased to state:—

(a) the number and total amount of loans sanctioned, and later actually disbursed to persons, under Madras Cottage Industries Loans and Subsidy Rules, 1948, in Nellore, Chittoor, Kurnool, Anantapur and Cuddapah Districts during 1950-51, 1951-52, and 1952-53, respectively;

(b) whether these loans in (a) are given on the mortgage of immovable property of either the borrower or his surety; and

(c) whether it is a fact that the Revenue Officials are given veto rights in the matter of actual disbursement of loans even after loans are recommended by area committees co-ordinating commitees and sanctioned by the Director of Industries?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao —

(a) A statement showing the particulars asked for is placed on the table of the House. *

(b) Loans are granted on the security of immovable property of the borrower or his surety.

(c) No, Sir. The assistance of Revenue Officials is sought only at the time of enquiry into loan applications in regard to the security offered by the applicant.

AGRICULTURAL SUB-STATION AT KANDUKUR DIVISION.

*670 Q—Sri S. Kasi Reddy.—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) whether the District Food Production Committee recommended to the Government to open an agricultural sub-station in Kandukur division of Nellore District: and

(b) if so, the action taken by the Government?

The Hon. Sri P. Thimma Reddi:—

(a) No.

(b) Does not arise.

PETITION FROM VALLEM VENKAMMA OF SYDAPURAM OF RAPUR TALUK.

*671 Q:—Sri S. Kasi Reddy:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(a) whether the Government have received any petition on 19-1-1954 from a woman, Vallem Venkamma of Sydapuram, Rapur Taluk, Nellore Distrct, regarding her illegal arrest by the Sub-Inspector of Sydapuram; and

* Vide Appendix, on page 248 infra.

(b) if so, the action taken by the Government?

The Hon. Sri N. Sanjeeva Reddi —

(a) The answer is in the negative.

(b) Does not arise.

WELL SUBSIDY SCHEMES IN ANANTAPUR DISTRICT.

*672 Q—Sri T. Lakshminarayana Reddi —Will the Hon. the Minister for Land Revenue be pleased to state

(a) whether the President, Anantapur District Planning Board, has sent a resolution passed on 23-12-1953 requesting the Government to reintroduce Well Subsidy Schemes in Anantapur District, and

(b) if so, the action taken by the Government?

The Hon. Sri Koti Reddi —

(a) Yes.

(b) The matter is under consideration.

CHOLERA DEATHS IN PENUKONDA TALUK.

*673 Q—Sri T. Lakshminarayana Reddi —Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state the number of cholera deaths in Penukonda Taluk in 1953.

The Hon. Sri D. Sanjivayya :—

The number of deaths due to cholera in Penukonda Taluk in 1953 is 74.

MADRAS GENERAL SALES TAX ACT 1939.

*674 Q—Sri K. Krishna Rao:—Will the Hon. the Minister for Education and Industries be pleased to state whether as a result of the recent judgment of the Madras High Court holding Section 16-A of the Madras General Sales Tax Act, 1939 *ultra vires* and void, instructions have been sent to all officers of the Commercial Taxes Department, not to launch cases in Criminal Courts of the type previously instituted when the legality of Section 16-A was not challenged; and if not, why not?

28th May 1954]

The Hon. Sri S. B. P. Pattabhirama Rao —

Under Section 15 of the Madras General Sales Tax prosecution can be launched against a dealer in the Court Magistrate of the 1st class for any of the offences specified in section, namely, failure to pay within the time allowed any tax assessed on him or any fee due from him, wilful submission of untrue return, or failure to submit returns etc. Sec. 16-A of the Act which was introduced by the Amendment Act of 1947 (Madras Act XXV of 1947), prohibited the validity of the assessment of any tax or of the levy of any fee or other amount made under Act being questioned in a Criminal Court. The High Court has held that provision is *ultra vires* of the Constitution and the Criminal Procedure Code. Steps are being taken to repeal this Section The judgment of the High Court does not prohibit the launching of prosecutions in a Criminal Court for any of the offences mentioned in Sec. 15 of the Act. No instructions have, therefore, been issued to the officers of the Commercial Taxes Department as suggested by the Member.

ANGALUR PANCHAYAT BOARD OF KRISHNA DISTRICT.

*675 Q— Sri G. Rama Rao.— Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether it is a fact that the Panchayat Angalur, Krishna District requested the Government to appoint an Executive Officer to the Panchayat Board and the action taken thereon?

The Hon. Sri P. Thimma Reddi:— The answer is in the negative. Government do not consider that there is a pressing need for an Executive Officer for the Panchayat at present.

MAHAJARS FROM THE LORRY OWNERS OF MADANAPALLI.

*676 Q— Sri D. Seetharamaiah.— Will the Hon. the Deputy Chief Minister be pleased to state:—

(a) whether the Government have received any Mahajars in February, 1954 from the Lorry owners of Madanapalle for the issue of permits to the lorries for the entire State and for reduction of surcharge on Motor Vehicles, and

(b) the action taken on these Mahajars?

[28th May 1954

Deputy Speaker — ఈ ప్రశ్నవిషయములో కొంతటైము యివ్వాలని సభ్యులు అంటున్నారు కాబట్టి దీన్ని రేపటికి వాయిదా వేస్తున్నాను.

The Hon Sri N. Sanjeeva Reddi :— ఈ ప్రశ్నను రేపటికి వాయిదా వేసినప్పటికిని రేపు చెప్పబోయే సమాధానముగూడా యిదే (a) Negative (b) Does not arise. ఇంతకన్న నేను ఎక్కువచెప్పటానికి ఏమిలేదు.

Deputy Speaker — పోనియ్యండి. రేపు యీ జవాబే చెప్పండి.

HOUSE RENT ALLOWANCE TO THE EMPLOYEES IN REVENUE DEPARTMENT WORKING IN SUB-TALUK HEADQUARTERS.

* 677 Q— Sri S. Narayanappa :— Will the Hon. the Minister for Land Revenue be pleased to state whether any representation is made to the Government regarding the payment of House Rent Allowance to the employees in Revenue Department working in Sub - Taluk headquarters; and if so, the action taken thereon?

The Hon. Sri K. Koti Reddi :—

No representation of the kind referred to has been received by the Government.

ANTI-MALARIAL OPERATIONS IN THE DISTRICTS.

* 678 Q— Sri P. Ranga Reddi .— Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether anti-malarial operations were conducted in all the districts; and

(b) whether the Government have got any scheme to extend these operations to all villages of Cumbum Taluk, in view of its situation adjoining to the Nallamalai hills?

The Hon. Sri D. Sanjivayya :—

(a) The answer is in the affirmative.

(b) Yes. Under National Malaria Control Programme an anti-malaria scheme for "Kurnool East" has been proposed with three units at Nandyal, Cumbum and Markapur, each under a Health Inspector. The Malaria control work will be undertaken in malaria endemic areas in

Nallamalai hills and in Cumbum, Markapur and Nandyal Taluks, and the whole scheme will be in charge of a Senior Entomologist with ancillary staff sanctioned at Nandyal.

REPRESENTATIONS FROM GUJARATHI MERCHANTS IN ANDHRA.

* 679 Q.— Sri K. Krishna Rao:— Will the Hon. the Minister for Education and Industries be pleased to state:—

(a) whether representations have been received from the Gujarathi merchants carrying on business in Andhra that section 13 of the Madras General Sales Tax Act may be amended to enable them to maintain and continue to maintain their accounts in Gujarathi language; and

(b) if so, the steps the Government have taken thereon?

The Hon. Sri S. B. P. Pattabhirama Rao:— Yes, certain representations have been received.

(b) The matter is under consideration of the Government.

TRANSFER OF POLICE CONSTABLES FROM NELLORE DISTRICT TO KURNOOL.

*680 Q—Sri S. Vemaiah:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) the number of Police Constables transferred in the regular course from Nellore District to Kurnool in February 1954; and

(a) if so, the circumstances under which they were transferred?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) In February 1954 five Head Constables and twenty Constables were transferred from Nellore district to Kurnool of whom three Head Constables and five Constables are in Kurnool Urban District and the rest in Kurnool Rural District.

(b) It became necessary to transfer them to Kurnool temporarily to fill up some vacancies in Kurnool as no

[28th May 1954

trained men were immediately available. As soon as newly recruited men complete their training in the Police Training School it is proposed to send back to Nellore all the men under reference brought here temporarily.

Deputy Speaker :—Question hour is over.

Sri C V K Rao —I rise to a point of order, Sir ఈ సభలో శ్రీ రామమూర్తి ఎన్‌క్వయిరీకమిటీ సిఫార్సులను అమలుపెట్టాలని తీర్మానించబడింది. దరిమిలా Deputy Chief Minister శ్రీ సంజీవరెడ్డిగారు ఆ తీర్మానమును అమలు పెట్టవలసిన అవసరములేదని statement యిచ్చినట్లు తెలుస్తున్నది. అందుచేత మిమ్ములను కోరేది యేమిటంటే (Interruption రేడియోద్వారాకూడా వార్తవచ్చినట్లు తెలుస్తున్నది.) ఇది సభను కించితపర్చటమే కాకుండా, యిది శాసనసభయొక్క నియమాన్నే వ్యతిరేకించటం కనుక తమరు ruling యివ్వాలని కోరుతున్నాను. నిన్నటిరోజున యీ House pass చేసినటువంటి motion ను తక్షణం అమలుపెట్టాలని మీరు రూలింగు (ruling) యివ్వాలని కోరతున్నాను.

The Hon. Sri N Sanjeeva Reddi ·— ఉపాధ్యక్షా! నేను శ్రీరామమూర్తి యిన్‌క్వైరీకమిటీ నివేదికను examine చేయలేదు. తరువాత ముఖ్యంగా యే చర్య తీసుకోవాలో ఏది అవసరమో ఏవేవి అమలుపెట్టాలనేది దీర్ఘంగా చర్చించాలి. ప్రభుత్వము యే కార్యక్రమమైన చేయడానికి పూనుకొన్నప్పుడు దానిని వెంటనే చేయాలని అంటే కొన్ని తప్పులు, చేయవచ్చు అందులో పొరపాట్లు చేయవచ్చు. గవర్నమెంటు ఒక Administrative Body, ఈ House ఒక Legislature Body. అందుచేత Government జాగ్రత్తగా ఆలోచించి యేదైనా పూర్తి effect యివ్వడానికి అప్పుడు వీలవుతుంది. ఏమైనా ఆలోచించిచేయాలి ఏది అంగీకరించాలో యేది సులభము అని ఆలోచించి తరువాత చర్యతీసుకోవాలి. అంతేకాని యిప్పుడు వెంటనే point of order raise చేయడానికి అవసరం యేముంది. ఐయినా యిక్కడ ఒక censure motion ఒకటి రాబోతూవుంది. అప్పుడు యీ point మీద యెట్లాగా మాట్లాడవచ్చు. అంతేకాని యిక్కడ point of order raise చేసి, అధ్యక్షులవారిని కోరేది యేమిటి?

The Hon. Sri T. Viswanatham — ఈ point of order raise చేయటంలో వుద్దేశ్యము నాకు అర్థంకావటంలేదు. ఇక్కడ Assembly floor మీద జరిగినదానికి point of order raise చేయటం వుంది. కాని ఇంకొకచోట జరిగినదానికి point of order raise చేయటం అనేది వుండదు.

Sri T. Nagi Reddi .— ఉపాధ్యక్షా ! నేను ఒక చిన్నవిషయమును యీ సందర్భంలో మనవిచేయదల్చాను. శ్రీ విశ్వనాథంగారు ఒకమాట అన్నారు. బయటమాటలకు, లోపలజరిగినసంగతులకు point of order యేమిటి అని అన్నారు (Interruption) నేను చెప్పేది పూర్తిగా విన్నతరువాత .Speaker గారిని అడిగి మీరూ ఒక chance తీసుకోవచ్చు నేను అడిగితీసుకొనే మాట్లాడుచున్నాను. ఆయన బయటచెప్పినవిషయం ఈ తీర్మానమును ఆచరణలోపెట్టవలసిన అగత్యములేదని. ఈ ఉదయం రేడియోలో ప్రసారింపబడింది అది నేను నా చెవులారావిన్నాను. ఇక్కడ Assembly లో అసలు యీ తీర్మానము రావడానికి non-official day ను official day గా మార్చి గవర్నమెంటు తీర్మానానికి ఒక amendment పెట్టి దానిని Assembly pass చేస్తే, ప్రభుత్వము division కోరకుండావుండే పరిస్థితులలో అది pass అయింది. అటువంటిదానిని మేము ఆచరణలోపెట్టవలసిన అగత్యములేదని Deputy Chief Minister చెప్పడం— అందులో యెవరో సామాన్యమంత్రి చెప్పటంకాదు,— వారావిధంగా చెప్పటం House యొక్క హక్కుకు భంగకరం కాదా? ఇటువంటి statements చేయకుండా అధ్యక్షులవారు హామీతీసుకోవాలి. ఈ తీర్మానమును వెంటనే ఆచరణలో పెట్టవలసినదిగా చేయవలసినదని మిమ్ములను కోరుతూ యిటువంటి derogatory to the House అయిన statements యివ్వకుండా మీరు రక్షణ యివ్వాలని కోరుతున్నాను

Sri K Varadachari .— అధ్యక్షా! యీ విషయంలో Deputy Chief Minister చెప్పటంలో యింకొక విషయంకూడ వుండివుంటుంది. ఇది legal తీర్మానమా? లేక illegal తీర్మానమా ? అని ఆలోచించవలసివుంది. అది Supreme Court లో గాని Federal Court లో గాని తీర్పుకువచ్చినపుడు దాని validity question రాకుండా చూడవలసివుంటుంది. ఆ విధంగా ఈవిషయాన్ని తీసుకోవాలని నేను సభవారిని కోరుతున్నాను.

Sri K. Rajagopala Rao :— Point of Order, Sir. అది illegal తీర్మానమని శ్రీ వరదాచారిగారు అంటున్నారు (interruption)

Deputy. Speaker :—Point of Order మీద, యింకొక point of order ను raise చేస్తున్నారా ?

Sri K. Rajagopala Rao .— అందులో తమరు గమనించవలసిన విషయం ఒకటివుంది. మనసభాగౌరవప్రతిష్టలను యెంతవరకు పాటిస్తున్నారా అని.

Deputy Speaker :— మీది point of order అని సమర్థిస్తూ definite గా చెప్పండి.

Sri K. Rajagopala Rao :— వారు అది illegal అని అంటున్నారు.

[28th May 1954

Deputy Speaker — I can give you time to explain to the House. అసలు point of order యెట్లా raise చేస్తున్నారో నాకు అర్థం కావటం లేదు.

Sri K. Rajagopala Rao :— అంతటి statement సభలో చేయకూడదని నేను సభ్యులకు మనవిచేస్తున్నాను. తమరు allow చేసిన తీర్మానము చర్చించగా ఒక నిర్ణయమునకు వచ్చాము. అది శ్రీ వరదాచారిగారు illegal అని, ఆలోచించవలసివుందని అంటున్నారు. అది సభా మర్యాదకు భంగం కలుగజేస్తున్నది. శ్రీ వరదాచారిగారు ఆవిధంగా అనటం సభహక్కుకు భంగకరం కనుక దానిమీద మీ ruling యివ్వాలని అంటున్నాను.

The Hon Sri N Sanjeeva Reddi — మనంచేసిన శాసనాలు యెన్నో కోర్టులో question చేయబడుతున్నాయి అందుచేత మనం చేసినది (legal) లీగలా ? (illegal) యిల్లీగలా ? అని వారు చెప్పటంలో తప్పులేదు.

Every Act is being questioned in the court of law. I do not know how it becomes unparliamentary to question the legality or otherwise of a bill.

Sri K. Rajagopala Rao :— అది ఆ రకంగా కోర్టుకువెళ్లితే మంచిది. The Hon. Member is questioning in the House itself. That is why it is unparliamentary and below the dignity of the House.

Sri Pillalamarri Venkateswarlu :— శ్రీ వరదాచారిగారు యీ House లో illegal తీర్మానము తీసుకువచ్చామని చెప్పారు. కోర్టులోనే మనం contest చేయవచ్చు. కాని యిక్కడ House లో pass చేసిన తీర్మానము యిప్పుడు యిక్కడ వరదాచారిగారు illegal అని అనటం చాలా తప్పు. వారు raise చేసిన point of order మీద మీ ruling యివ్వాలని కోరుతున్నాను. ఈ House లో pass చేసిన తీర్మానమును illegal అని అనటం House dignity కి భంగకరమని యీ point of order ను raise చేశాము. అందువల్ల శ్రీ వరదాచారిగారు సభామర్యాదను పాటించలేదని అందుకు శ్రీ వరదాచారిగారి వారి మాటలను వుపసంహరించుకోవలసినదిగా చేయమని కోరుతూ మన మర్యాదను స్పీకరుగారి మర్యాదను కాపాడమని నేను కోరుతున్నాను.

Sri K. Varadachari :— మన తీర్మానాలు కోర్టుకు పోయినప్పుడు రద్దు చేయటం అనేది ఒకవిషయం. అటువంటి చిక్కులులేకుండా పరిశీలన చేసుకోవటం మంచిది. ఇది రెండవవిషయం. ఈవిధంగా చెప్పటంలో సభను అగౌరవపర్చటమనేది యేముంది ?

Sri M. Hanumantha Rao :— ప్రతిసభ్యునకు point of order raise చేసే హక్కువుంది. (Interruption)

28th May 1954]

Deputy Speaker :— నేను శ్రీ లచ్చన్న గారిని పిలిచానండి.

Sri G. Latchanna :— అధ్యక్షా! మొదట శ్రీ C. V raise చేసిన point of order వుండగా మరొక hon Member, శ్రీ రంగాచారిగారు మాట్లాడిన విషయంపై యింకొక point order ను raise చేయటం జరిగింది. మొదటి సమస్య శ్రీ C V K రావుగారు లేవదీసినది. ఈ సభవారు pass చేసిన తీర్మానమును పాటించవలసిన అవసరంలేదని Deputy Chief Minister గారు చెప్పారని పత్రికలలో ప్రకటనలు చేసినట్లు మాకు రూఢిగా తెలుస్తున్నది. ఇది సభయొక్క హక్కును భంగపర్చటం కాదా? అయితే దీనిని point of order గా తీసుకుంటారా? లేక privilege motion గా తీసుకుంటారా? అది తమరే నిర్ణయము చేయవచ్చు. Deputy Chief Minister గారు యిచ్చిన statement ను బట్టి వారి మాటలలోనే ఒప్పుకొంటున్నట్లు తెలుస్తున్నది శ్రీ C V. K రావుగారు వారి point of order లో raise చేసినటువంటి విషయాలను గురించి Deputy Chief Minister గారు మాట్లాడుతూ వారలా చెప్పామని argue చేస్తున్నారు. అంటే వారావిధంగా ప్రకటనచేసినట్లు ఒప్పుకొంటున్నట్లు తెలుస్తున్నది. ఈ Assembly చేసిన తీర్మానమును పాటించ నవసరములేదని Deputy Chief Minister గారు చెప్పటం యీ సభయొక్క హక్కులను భంగపర్చటం అవుతుంది. కాబట్టి దీనిని privilege motion గా తీసుకోవాలని మిమ్ములను కోరుతున్నాను. ఇది మూడవసమస్యగా తీసుకోవలసి వున్నది.

Sri M. Hanumantha Rao :— ఇప్పుడొక point of order ఉంది. ఈ సందర్భంలో నేను ఇక్కడ చేసే విజ్ఞప్తి ఏమంటే - ఇక్కడ ఒక సమస్యమీద తీర్మానం pass అయింది. దానిమీద ఉపముఖ్యమంత్రిగారు విరుద్ధమైనవ్యాఖ్యానం చేసినట్టు తెలుస్తున్నది. రేడియోలోకూడా ఈ విషయం వచ్చినట్లు తెలుస్తున్నది. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వం స్పష్టంగా తమ వైఖరి ఏమిటో చెప్పకుండా ఉపముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ దాన్ని ఆలోచించాలి, పరిశీలించాలి, అని చెపుతున్నారు. ఇది చాలా అప్రస్తుతంగా కనిపిస్తున్నది ఇటువంటి సందిగ్ధసమయంలో సుస్పష్టమైనవిధానంతో ముందుకు రావాలి, లేకపోతే House passచేసిన తీర్మానం ఏ వైఖరికి గురికాబోతున్నదో తెలియని విషమపరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి దీనిమీద సుస్పష్టమైన ప్రకటనతో ముందుకురావాలని చెప్తున్నాను.

Sri T. Nagi Reddi :— We want clarification, so far as yesterday's resolution is concerned, as to what the attitude of the Government is going to be. Is the Chief Minister going to do it? That is the question that now arises.

The Hon. Sri T. Viswanatham :— Deputy Chief Minister మాట్లాడినారు. తరువాత నేను మాట్లాడినాను. ఇప్పుడు Chief Minister గారు చెప్పాలని

[The Hon. Sri T. Viswanatham] [28th May 1954

అంటున్నారు. ఎక్కడో ఏదో శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారంటే ఆయన ఏమైనా వ్రాసి ఇచ్చారా? ఏమీలేదు. (నవ్వు) The resolution of the House will have the effect of a resolution Every resolution has got a certain effect and this resolution will have the same effect, neither more nor less దానిమీద వాదోపవాదాలు అవసరంలేదు. Assembly లో తీర్మానం pass అయినతరువాత ఆ తీర్మానం Assembly మామూలు కార్యక్రమాల ప్రకారం నడుస్తుంది.

Sri Pillalamarri Venkateswarlu — ఇది official business గా move చేశారు. నిన్న pass చేసిన తీర్మానానికి ఒక ప్రత్యేకతకూడా ఉంది. అది official business గా తీసుకొనివచ్చారు. దానిమీద non official amendment వచ్చింది. ఇది non-official resolution క్రింద తీసుకోడానికి వీలులేదు. ఇది కేవలం రికమండేటరీగా కాకుండా మాండేటరీగా తీసుకోవాలి. House లో ఒక తీర్మానం pass చేశాం ఆ తీర్మానాన్ని తిరిగి examine చేస్తాం అని చెప్పడానికి మీకు హక్కు లేదు. మీరు దానిని implement చేస్తే చేయండి లేకపోతే resign చేసిపొండి. (నవ్వులు) దానిమీద మీకు examine చేసే అధికారం లేదు. శ్రీ సంజీవరెడ్డిగారు దాన్ని మేము examine చేయాలని చెప్పారు. ఆ తీర్మానాన్ని మనమంతా కలిసి pass చేశాం. Official resolution గా pass అయింది. ఏదైనా ఒక Bill pass చేస్తే automatic గా అది law అయిపోతుంది. అలాగే దాన్నికూడా implement చేయవలసిన అవసరం ఉంది. శ్రీ విశ్వనాథంపంతులుగారు మామూలు కార్యక్రమాలకు వలెనే దాన్ని అమలుచేస్తాం అని చెప్పారు. మామూలు కార్యక్రమాలను వారు ఎంతవరకు అమలు జరుపుతున్నది మాకు తెలుసు. ఇది official resolution కాబట్టి దాన్ని implement చేయవలసినబాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఎలా చేస్తారో, చేయరో చెప్పవలసిన బాధ్యత కూడా వారిమీద ఉంది.

My contention is that you will have to implement it and not examine it. Examination is not part of implementation.

Sri T. Nagi Reddi :— మద్రాసులో ఇటువంటి తీర్మానం ఒకటి వచ్చినప్పుడు శ్రీ విశ్వనాథంగారు ఆ తీర్మానంమీద ఇచ్చిన ఉపన్యాసంలో ప్రభుత్వం దాన్ని ఆచరణలో పెడతారా లేక రాజీనామా ఇస్తారా అని అడిగారు. అలాగే దీన్ని ప్రభుత్వం అమల్లో పెడుతుందా లేక రాజీనామా ఇస్తుందా అని అడుగుతున్నాను. శ్రీ విశ్వనాథంగారు ఆనాడు ఇచ్చిన statement కు ఈ నాడు చేసి ఇచ్చిన statement కు సంబంధం ఉంది. అది official తీర్మానంగా pass అయింది, నానఫిషియల్ తీర్మానంకాదు. దీన్ని ఆచరణలో పెడతారా, పెటరా అనేది కావాలి. పెట్టకపోతే దానిమీద రాజీనామా ఇస్తారా ?

28th May 1954]

The Hon Sri N Sanjeeva Reddi — Government ఉంటుందా రాజీనామా ఇస్తారా అని అడిగారు. అది మనం మధ్యాహ్నం ఒంటిగంటలోపుగా తేల్చుకో వచ్చు. వారు వేసిన ప్రశ్నకు House సమాధానం చెప్పే అవకాశం ఉంది, కాని మాప ఒక గంటలో ఏదో ఒకటి తెల్చుకోడానికి అవకాశంఉంది ఇప్పుడు మనం కాలాన్ని అంతా ఇక్కడ ఉపయోగించుకోదంకంటే ఈ ఉపన్యాసాలన్నీకూడా ఆ సెన్సార్ మోషన్ కింద చెప్ప వచ్చు. Assembly పొమ్మనిచెపితే ఒక గంటకూడా ఉండం.

Sri N V Rama Rao :— ఇప్పుడు లా మంత్రిగారు శ్రీసంజీవ రెడ్డిగారు బైట మాట్లాడినదానికి ఇక్కడ జవాబుచెప్పవలసిన అవసరంలేదని చెప్పారు. మేము ఇంకా రామమూర్తికమిటీ రిపోర్టువిషయంలో పరిశీలించాలి, ఇంకా దాన్ని Cabinet consider చేయలేదని చెప్పారు. అది consider చేయకుండా Prohibition మంత్రిగారు దాన్ని సభ్యులను consider చేయమని వారిముందుపెటడం దానిమీద amendments పెటడం అవి pass కావడం జరిగింది శ్రీసంజీవరెడ్డిగారు యిప్పడు ఈ సభలోకూడా వారు బయట చెప్పినది confirm చేస్తూ మాట్లాడిరి. ఉపముఖ్యమంత్రి అయిన వారు అట్టి బాధ్యతారహితమైన statement యివ్వంవచ్చినట్లు బయటయివ్వకూడదని మా ఉద్దేశ్యం. లచ్చన్నగారు తెచ్చే అభిశంశన తీర్మానాన్కి దీనికి ఏవిధమైన సంబంధము లేదు. లచ్చన్నగారి అభిశంశనతీర్మానం ఈనాం రైతులవిషంలో ఒక ప్రత్యేకసమస్యపై తెచ్చిన అభిశంశన తీర్మానం. దానికి దీనికి ఎంతమాత్రం సంబంధంలేదు. శాసనసభలో pass అయిన తీర్మాన మునకు విరుద్ధముగ సంజీవరెడ్డిగారు బయట ఆవిధముగ బాధ్యతారహితముగ మాట్లాడ వచ్చునా, లేదా, అనే విషయమే ఇపుడు తేలవలసియున్నది.

Sri P. V. R. Gajapathi Raju .— Mr. N. V. Rama Rao has spoken and I think I will have to endorse his view completely .It is a matter of privilage. The statement of the Minister and in this instance Mr. Sanjeeva Reddi who is designated as the Deputy Chief Minister who occupies a special position in the whole of India is important. In no other place in India, except the Andhra state, have we a Deputy Chief Minister. So we must assume that the Deputy Chief Ministership is an important position. That is chiefly because he represents the Congress party which is the only important party in the administration. All the other groups in the administration are non-existent political parties as far as the Election Commissioner is concerned. The Election Commissioner recognises no other party expect the Congress Party as an all-India party. Therefore the Deputy Chief Minister occupies a special position. It is not as if Mr. Prakasam has done it on privilege of the Congress. It is a very important issue. If the Deputy Chief Minister wanted to say something, he could have

[Sri P. V. R. Gajapathi Raju] [28th May 1954

said it on the floor of this House. The verdict was given in this House and he should have said it in this House either he wants to enforce or does not want to enforce it. The decision therefore I believe is a matter of privilege and the matter on hand has nothing to do with the censure motion. I have not given a censure motion. Somebody else has done it. It has not even been moved and therefore the question of its discussion does not arise. Mr. Sanjeeva Reddi has referred to a motion which has not yet been moved and even if it is moved it refers to some other subject and has nothing to do with the question of privileges of this House. I think you should give a ruling on the privilege question.

Sri K. Krishna Rao — ఇక్కడ చర్చజరిగినతరువాత Deputy Chief Minister గారు statement యిచ్చినట్లుగా Hindu లోను Indian Express లోను పడింది. అయితే ఈవిధంగా House లో మనం పాస్ చేసిన తీర్మానమునకు వ్యతిరేకంగా Deputy Chief Minister హోదాలోవున్న సంజీవరెడ్డిగారు బైటచెప్పడంవల్ల ఈ House యొక్క privilege కి భంగం కల్గింది. House లో ఆమోదించవలసిన తీర్మానంయొక్క privilege ని ఎక్కువగా చూడవలసి ఉంది. సంజీవరెడ్డిగారు ఈవిధంగా బైటచెప్పి అది House యొక్క తీర్మానానికి సంబంధంలేదన్నారు. Deputy Chief Minister హోదాలో ఉండి House లో ఆమోదింపబడిన తీర్మానమునకు వ్యతిరేకంగా బైటచెప్పడంవల్ల House యొక్క privilege కి, ఆ తీర్మానంయొక్క privilege కి కూడా భంగంకల్గింది. House లో పాస్ చేయబడిన తీర్మానమునకు ఎక్కువ privilege ఉంటుందన్నసంగతి విశ్వనాథంగారికి తెలుసు. ఈ విధంగా Deputy Chief Minister హోదాలోఉండి, House యొక్క privilege కి భంగం కలుగజేసినందువల్లను దీనికి precedent ఉన్నది కనుకను దీనిని మీరు privilege motion గా తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

The Hon. Sri D. Sanjivayya :—ఇది బైటజరిగినవిషయం House బైట ఒక మంత్రిగారు statement యిస్తే ఇది point of order కు subject ఏమీ కాదు. ఇది House యొక్క privileges కు సంబంధించినది. కనుక అది privilege motion కు subject కావచ్చు. C. V. K. Rao గారు దీనిని point of order గా raise చేశారు. అందువల్ల Deputy Speaker గారు దీనిని out of order గా చేయవచ్చు. దీనిని వారు ముందుగా privilege motion కు notice యిస్తే ఆ విధంగా దానిపై చర్చసాగించుకోవచ్చు.

Sri Vavilala Gopalakrishnaiah :— అధ్యక్షా! నిన్నటిరోజున ఈ విషయంలో మనం ఒక తీర్మానానికి వచ్చాము. అసలు ఇది non-official resolution గా తీసుకువచ్చాము. తరువాత దీని official resolution అంటున్నాము. రామమూర్తి

కమిటీ repor లోని recommendations ను implement చేయడమనేది consider చేయాలని సవరణతో సహా నిన్న మనం ఈ House లో చేసినతీర్మానం ఏమిటంటే, రామమూర్తికమిటీ నివేదికను వెంటనే implement చేయాలనిచెప్పి ఇది official resolution కనుక దీనిని తప్పక వెంటనే implement చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది Non-official resolution అయినట్లయితే దానిని implement చేయకపోయినా పర్వాలేదు. ఇది official resolution కాని non-official resolution కాదు. అందువల్ల దీనిని తప్పక implement చేయాలి. ఈ official resolution నిన్న pass అయినది. దీనిని తప్పకుండా implement చేయవలసి ఉన్నపుడు ఈ resolution House లో pass అయినపుడు దీనిని implement చేయడంలేదని, దీనినిగురించి వ్యతిరేకంగా Deputy Chief Minister హోదాలో సంజీవరెడ్డిగారు బైటచెప్పడం House యొక్క privilege కి భంగం కల్గించినట్లవుతుంది. విశ్వనాథంగారు, బైట మంత్రులుచెప్పినమాటలకు House లో చేసిన తీర్మానాలకు సంబంధంలేదు, House లో కనుక ఈ విధంగా మాట్లాడితే అపుడది House యొక్క privilege కి భంగం కల్గుతుంది అని చెప్పారు. ఇదివరలో composite Madras State లో ఈ విధమైన సమస్య ఒకసారి వచ్చింది అపుడు non-official resolution గా ఒకసారి ఓడిపోయి తరువాత official resolution గా నెగ్గడం జరిగింది. అపుడు దానిని అమలుజరుపుతారా, జరపరా, జరపకపోతే రాజీనామా యిస్తారా, అని అడిగారు. అపుడు వారు ఆలోచిస్తామని చెప్పారు. ఈరోజున privilege motion విషయమై మాట్లాడుతుంటే సంజీవరెడ్డిగారు ఈ రోజునే censure motion ఒకటి చర్చకు ఉంది ఇంకొక అరగంటలో చర్చకువస్తుంది, అపుడు మీరు మీయొక్క అభిప్రాయాలను ఆ సమయములో చెప్పుకొనవచ్చును, ఆ motion నెగ్గితే దానిప్రకారం ఈ మంత్రివర్గం రాజీనామా యిస్తుంది. అని చెప్పారు. ఆ censure motion వుడంటే అది మంత్రివర్గంమీద censure అవుతుంది కాని

Deputy Speaker మీరు ఏదిచెప్తున్నారో దేనినిగురించి చెప్తున్నారో సరిగా clear గా చెప్పండి.

Sri Vavilala Gopalakrishnaiah :— నేను వివరంగా చెప్తున్నాను.

Deputy Speaker:— నాకు వివరంగా అవసరంలేదు. మన ఎదుటనున్న విషయంపై మీ అభిప్రాయం ఏమిటో తెలియజేయండి. ఇపుడు మనముందు ఉన్నది censure motion విషయంకాదు. ఇంకొకటి. ఇది point of order క్రిందకు వస్తుందని వారు అంటున్నారు. రాదని నేను అంటున్నాను. మీకు ఏమైనా తెలుసుంటే ఇది point of order క్రిందకువస్తుందో రాదో చెప్పండి.

[28th May 1954

Sri Vavilala Gopalakrishnaiah — ఇందులో point of order ఉంది. సంజీవరెడ్డిగారు బైట ఆవిధంగా చెప్పడం House యొక్క privilege కి భంగం కల్గించినది కనుక privileges motion క్రింద ఇపుడు నేను దీనిని యిస్తున్నాను. అయితే మీరు privilege motion కు ముందుగా notice వ్రాసి యివ్వాలని చెప్పవచ్చు ఇలాంటి వ్యవధిలేని సమయంలో అత్యవసర పరిస్థితుల్లో privilege motion కు వ్రాయ నవసరం లేకుండా ముందుగా, notice యివ్వ నవసరంలేకుండా సభలోమాట్లాడుతూ ప్రివిలేజ్ మోషన్‌గా యివ్వవచ్చును. అందుచేత నేను దీనిని privilege motion గా యిస్తున్నా నని చెప్తున్నాను. Deputy Chief Minister గా సంజీవరెడ్డిగారు యిచ్చిన statement House యొక్క privileges కి భంగం కలిగించింది కాబట్టి దీనిని Privileges Committee కి పంపవలసిందిగా నేను తీర్మానం ప్రతిపాదించు చున్నాను. దానిని allow చేయవలసిందని వ్రాసి ముందుగా నోటీస్ యివ్వలేదు కనుక దీనిని point of order గా allow చేయాలని నేను కోరుతున్నాను.

Sri R. Lakshminarasimham Dora ·— We have been discussing a matter which is not at all before the House. Some members say it is a breach of privilege of this House.

Hon. Members .— తెలుగులో చెప్పండి.

Sri R Lakshminarasimham Dora :— మీరందరూ ఇప్పటికి English లోనే మాట్లాడారు. కాని నన్నుమాత్రం తెలుగులో మాట్లాడుమంటున్నారు. ఇపుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు, మిగతా మిత్రులు చెప్తున్నారు. ఇప్పటికి ఇలాంటి privilege motion రానేలేదు. ఇపుడేమీ లేకుండా చర్చ జరుగుతోంది. ఇపుడేదైనా తీర్మానం House లో pass చేయబడితే దానిని గవర్నమెంట్ అమలుజరిపేలాగున చూసే అధికారం స్పీకర్‌కులేదు. ఈ House కే వుంది. ఆతీర్మానమును కనుక గవర్నమెంట్ అమలు జరుపకపోతే స్పీకర్‌గారి rulings ద్వారా వాటిని అమలుజరుపడానికి స్పీకరుగారికి ఏమాత్రం అధికారంలేదు. వానిని అమలుజరుపకపోతే తిరిగి ఈ House గవర్నమెంట్ మీద No-confidence Motion తేవడానికి వీలుంటుంది. No-confidence Motion తెచ్చినట్లయితే ఏమైనా ఉపయోగం ఉంటుంది. అంతేకాని privilege motion కనుక తీసుకువస్తే దీనిని Privileges committee కి పంపుతారు. Privileges కమిటీకి పంపినందువల్ల ప్రివిలేజ్ కమిటీ ఏమిచేయగలదు? ఏమీ చేయలేదు. House చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం అమలుచేయించడానికి ప్రతిఫలం వారికి ఇది సాధనంకాదు. తగిన సాధనం ఉందనే ఉన్నది. privilege motion తీసుకువచ్చినందువల్ల ఏమాత్రం ప్రయోజనం లేదని నా అభిప్రాయము.

Sri G. Latchanna:—ఈ motion ను గురించి విభిన్నములైన అభిప్రాయాలను చాలామంది సభ్యులు వెల్లడించారు. దీనిని privilege motion గానే పరిగణించవచ్చు.

అసలు మంత్రిగారు House యొక్క privileges కి భంగకరంగా రాతపూర్వకంగా వారి అభిప్రాయాలను వెల్లడిచేశారు. ఈ House privilege కి భంగంకల్గినపుడు privilege motion కు notice యిస్తున్నానని చెప్పినపుడు దానిని allow చేయడానికి అధ్యక్షుల వారికి సంపూర్ణాధికారం ఉన్నది. నిన్న pass అయిన తీర్మానం ప్రభుత్వం తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలనే విషయం స్పష్టమైంది. మేము వాటిని ఆచరణలో పెట్టమని చెప్తూ ఇపుడు ఉన్నటువంటి censure motion మీద మీ అభిప్రాయాలను వెల్లడిచేసుకోండి, సభ అభిప్రాయం తెలియచేయండి అని Deputy Chief Minister గారు చెప్పడం సబబుగా లేదని నేను చెప్తున్నాను.

డిప్యూటీ మంత్రిగారు ప్రొహిబిషనుమీద అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వ యొక్క policy ని విమర్శించడానికి ప్రతిపక్షమునకు అవకాశం యివ్వడానికి వుద్దేశించి నట్లయితే యీతీర్మానం అమలుచెయ్యం అని ప్రకటనచేసి మీరు యేమిచేసుకుంటారో చేసుకోండి అని చెబితే ప్రతిపక్షంవారు ధైర్యంతో, సాహసంతో, శక్తితో ప్రయత్నం చేయడం అనేసమస్య వస్తుంది గాని అసలుసమస్యవిషయంలో తమవిధానం సంజీవరెడ్డిగారు సగంచెప్పి, సంజీవరెడ్డిగారు చెప్పింది సరికాదని Finance Minister గారు చెప్పి నాకు సంబంధంలేదన్నట్లు సంజీవరెడ్డిగారు కూర్చుని, ముఖ్యమంత్రిగారు యేమీ పట్టించుకోకుండా వుంటే ప్రభుత్వం ఎట్లా జరుగుతుందనుకోవడం? దేనిమీద ప్రతిపక్షంవారు అభిప్రాయం చెప్పడం? అది సాధ్యంకాదు. ఇప్పుడువచ్చిన సమస్య వావిలాల గోపాలకృష్ణయ్యగారు point of order raise చేశారు. అది privilege motion క్రిందకు వస్తుందా రాదా అన్నది యిప్పటిసమస్య. ఉదాహరణకు యిటీవలపత్రికలలో ఒకవిషయంగురించి చదివాం. Council of State మెంబర్లు పిల్లకాయల మాదిరి ప్రవర్తిస్తున్నారు, అది సరైనది కాదని ఒక పార్లమెంటుసభ్యుడు ప్రకటించినప్పుడు Council of State లో ప్రివిలేజి మోషను తెస్తే మవ్లంకరుగారు ఆ ప్రివిలేజిమోషను accept చేయవచ్చుననగా డాక్టరు రాధాక్రిష్ణన్‌గారు చర్యతీసుకున్నారు. అందుచేత వావిలాల గోపాలకృష్ణయ్యగారి ప్రివిలేజిమోషను రాతపూర్వకంగా నోటీసులేదన్న technical objection పెట్టకుండా Privileges Committee కి refer చెయ్యడం న్యాయం అని మాత్రం మనవి చేస్తున్నాను.

Deputy Speaker :— ముఖ్యమంత్రిగారు మాట్లాడినతరువాత నా రూలింగు యిస్తాను.

Sri K. Rajagopala Rao :— రూలింగుయిచ్చేముందు మా points కూడా వింటే బాగుంటుంది అని మనవిచేస్తున్నాను.

The Hon. Sri T. Prakasm :— అసలు ముఖ్యమంత్రిగారు మానంబాల్చి కూర్చున్నారని గౌతులచ్చన్నగారు చెప్పారు. దేనికయినా ఒకపద్ధతివున్నది. ముఖ్యమంత్రి

గారు మాట్లాడవలసిన అవసరంవచ్చినపుడు వారు తప్పకుండా మాట్లాడవలసినదే. అయితే సభలో అసలు వ్యవహారం యేమిటో స్పీకరుగారు ఎక్కడకూర్చున్నారో ఆయనకు వుండే అధికారంయేమిటో ఆసంగతి మనం గమనించకుండా మన చిత్తంవచ్చినట్టుగా ఎవరికితోచిన మాటలు వారు యిష్టంవచ్చినట్టు మాట్లాడుతూవుంటే ముఖ్యమంత్రిగారు యేవిధంగా కలుగచేసుకొన వీలవుతుందో ఆలోచించుకోకుండా లచ్చన్నగారు, ఎంతో లెక్చరు చేస్తూ వున్నారు. ఇది రవ్వంత వ్యవహారంతప్ప యింకేమీలేదు. అందరం కూర్చుని చేస్తున్న యీ subject కు సంబంధంలేకుండా ఏవిధమైనటువంటి ఆలోచనలేకుండా యీచర్చ జరిగింది; మాటకు మాట, చెప్పుకుంటూ యిష్టంవచ్చినట్లు మాట్లాడేపద్ధతిలో మీరందరూ కూర్చుని చూస్తూవుంటే యేమిపని జరుగుతుంది. అసలు యీ discussion రావడానికి యిక్కడ యేమయినా అవకాశంవున్నదా అన్న ప్రశ్నమీద ముఖ్యమంత్రిగారికి మొట్టమొదట మీరు అవకాశం యిచ్చినట్లయితే చెప్పివుండవలసినదే. ఆ అవకాశం రాలేదు ఇక వచ్చిన ప్రశ్న ఏవిధమైన ప్రశ్న? ఎక్కడో సంజీవరెడ్డిగారు మాట్లాడారు, రేడియోలో విన్నాం అన్నారు. ప్రపంచంలో యీ మోస్తరుగా శాసనసభలో వాదప్రతివాదాలు జరగడం వినలేదు. రేడియోలో విన్నమాటలమీద censure motion, privilege motion అని యిట్లా చెప్పినమాట ఎక్కడా వినలేదు. ఎక్కడో సంజీవరెడ్డిగారు చెప్పారు అంటూ ఆ మాటమీద దీన్ని తీసుకువచ్చి privilege motion, official motion అని యిక్కడ అన్నిసంగతులలో expert గా వున్నటువంటి పిల్లలమర్రి వెంకటేశ్వర్లులేచి చెప్పారు. నాగిరెడ్డిమాటచెప్పను. ఎందుకంటే ఆయన Leader of the Opposition కనుక ఆయన అప్పుడప్పుడు చెబుతూవుంటారు. ఇక్కడ ఏది official, ఏది non-offical, ఎవరు తీర్మానంచేశారు అని ఆలోచించాలి. అసలు మామూలుగా ఎక్కడయినా ఏది సంబంధంవున్నవిషయం అని గ్రహించి కూర్చుని విచారించవలసిన సంగతి. ఎక్కడవచ్చింది official motion? ఈ official motion ఎవరు తీసుకువచ్చారు—పట్టాభిరామారావు గారు తీసుకురాలేదు. నా పేరుమీద వచ్చింది. తాసబ్జెక్టుమీద రూల్సు suspend చేశాము. రిపోర్టును consider చేయవలసినదని చెప్పబడింది. ఏమి official resolution వచ్చింది? ఎక్కడనుంచి official resolution వచ్చింది? వస్తే ఏమి మీరు గెలిచారు, ఏమి ఓడిచారు ఇప్పుడు ఏమి పొడుస్తాం అంటారో నాకు బోధపడడంలేదు. శాసనం ఏమీ లేకుండావుంటే కంఠశోషగా సంబంధంలేనివిషయాలు మాట్లాడకుండా స్పీకరుగారు వారిని వుంచవలసినది. సంజీవరెడ్డిగారు ఎక్కడో మాట్లాడారట దానికోసం రాజీనామాయిస్తారా యివ్వరా అని అడుగుతున్నారు. రాజీనామాయివ్వడం, యివ్వకపోవడం తీర్మానం చేసేందుకు ముఖ్యమంత్రికి Constitution లో అధికారంవున్నది. Constitution లోని ఫలానా క్లాజుక్రింద ముఖ్యమంత్రి నిబంధనలను violate చేశారు అని చెప్పడంలేదు. Official resolution రాలేదు అని మీ ముందువున్న కాగితాలు చూసుకున్నారు. అందులో official లేకపోతే privilege motion అన్నారు. ఏదో శాస్త్రం చెప్పినట్టు, చిన్నపిల్లల

పుస్తకాల్లో చదివినట్టు, నవ్వకాకపోతే నీ అబ్బ, రాకపోతే నీ తాతచెశాడు అని తోడేలుచెప్పినమాదిరిగావున్నది. ఈవిధంగా చర్చ జరుగుతూవుంటే చూస్తూవున్నావని, మానందాల్చావని గౌతు లచ్చన్నగారు చెప్పారు ఇటువంటిమాటలు సాంతవ్యవహారం అని చెప్పి గ్రహించుకొని రూలింగు యిచ్చివుండవలసినది. చదువుకోండి ఏమని official resolution వచ్చిందో ?

Sri Vavilala Gopalakrishnaiah —అధ్యక్షా! ఇప్పుడు నేను చెప్పేదేమిటంటే.

The Hon Sir T Prakasam — వావిలాలగోపాల క్రిష్ణయ్యగారు సమయానికి అడ్డంవేస్తారు. అది పనికివచ్చినా పనికిరాకపోయినా దానిగురించి చమత్కారంగా మాట్లాడతారు. అందుచేత నేను మనవిచేస్తున్నదేమిటంటే మీకు official resolution రాలేదు. ఈ official resolution మీరు చదువుకోండి. రూలు suspend చేసినసంగతి మీరు ఆలోచించారా ఆరూలుయొక్క వుద్దేశం తీసివేశాం అనిఆలోచించారా ? ఒకరితరువాత ఒకరు amendments యిచ్చారు. ఆ amendments లో ఏదివుంచారో ఏది వుంచలేదో అన్నవిషయంకూడా ఆలోచించలేదు. మీరొక బిల్లు పెట్టండి. ఎక్కడెక్కడ ఎవరు మాట్లాడినా సరే యీబిల్లు చెప్పినప్రకారంగా వారు యిక్కడనే యీసభలోనే విచారించబడి శిక్షించబడి జెయిలుకుపంపించవలసినదిగా బిల్లు పెట్టండి. అలాంటిబిల్లుపెడితే యిప్పుడు జరిగింది చేసుకోవచ్చు. అంతేగాని అసలువిషయం తెలుసుకోకుండా వృథాగా సందేహాలతో బాధపడుతూవున్నారు. నక్రమంగావున్నదాంట్లో ఒప్పుకోవలసినచోట ఒప్పుకోమంటే అమలు చేయాలంటే దానికి ఎలాంటి ఆక్షేపణలేదు.

Sri M. Hanumantha Rao .— On a point of order, Sir, అధ్యక్షా నిన్న pass చేసినతీర్మానం non-official resolution గానూ, ఏదో consideration కోసం పెట్టాంకాని, అసలు resolution ప్రభుత్వానిదే కాదని ముఖ్యమంత్రిగారు ఇక్కడున్న rules కు వ్యతిరేకంగా ప్రకటనచేశారు. ఇది rules కు వ్యతిరేకం అనీ out of order అనీ మనవిచేశాను.

The Hon. Sri T. Prakasam :— నేను కూర్చోకుండానే ఇంకో మెంబరు మాట్లాడవచ్చునా.

Sri M. Hanumantha Rao :—Proviso to Rule 24 says:—"Provided that on a motion made by a member of Government for the suspension of this rule, the Assembly may resolve to transact Government business on those Thursdays which are available for non-official business under the above rule"

ముఖ్యమంత్రిగారు ఈ rule suspend చేసి ఆ తీర్మానం ప్రవేశపెట్టారు. ఇంకో మంత్రిగారు ఇది గవర్నమెంటు business అని చెప్పారు. దాన్ని conduct చేయుటకు

House అంగీకరించింది. ముఖ్యమంత్రిగారి ప్రకటన out of order అని ruling ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

The Hon. Sri T. Prakasam — Hanumantha Rao గారు కొంచం ఆలోచించి మాట్లాడతారనుకునేవాణ్ణి. ఇప్పుడు దానికికూడా అవకాశంలేకుండా మాట్లాడారు.

Sri T. Nagi Reddi — మన Assembly Rules లో ఏమి ఉన్నది హనుమంతరావుగారు చెప్పారు.

Deputy Speaker — వారు కూర్చున్నతరువాత explain చేయండి. ఒకరు మాట్లాడుతూయుండగా మాట్లాడడం అసభ్యం. శాసనసభా సాంప్రదాయాలు అందరూ పాటించవలసిన బాధ్యత ఉన్నప్పుడు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి మాట్లాడుచున్నప్పుడు Opposition Leader మాట్లాడుట unparliamentary చర్య.

Sri T. Nagi Reddi :—(Began to speak.)

Mr. Deputy Speaker : —You never took my permission.

Sri T. Nagi Reddi :—I am raising a point of order and I have the privilege to speak and I must speak.

Sri B Krishnamurthi Rao .— అనుమతి ఇచ్చారా.

Deputy Speaker:—మీరందరూకూడా అనుమతియిస్తేనే మాట్లాడుతున్నారా?

Sri T Nagi Reddi — The point of order is...ఒక rule చదివి ఆ rule లో విషయాలు జ్ఞాపకంచేసి నిన్నజరిగిన తీర్మానాన్నిగురించి ప్రస్తావించినతరువాత అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని పాటించబోమనడం మన rules తిరస్కరించడం.

Sri S. Narayanappa :—Sir, on a point of order.

Deputy Speaker: — గౌరవసభ్యులను సభలోనుంచి పొమ్మనేస్థితిలోకి తీసుకు రావలదని కోరుచున్నాను. సక్రమంగా కార్యక్రమం నిర్వహించేబాధ్యత మీ పైన కూడా ఉన్నది. అది సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నాను.

Sri S. Narayanappa . — ప్రభుత్వంతరఫున ముఖ్యమంత్రిగారు మాట్లాడి నప్పుడు సాంప్రదాయాలు స్పష్టంగా పాటించాలని చెప్పిన నాగిరెడ్డిగారు rules వ్యతిరేకిస్తూ మాట్లాడడం అసమంజసం, సాంప్రదాయానికి విరుద్ధం. దానిపై అధ్యక్షులు సక్రమమైన ruling ఇచ్చారు. దానికి అభివందన తెలుపుచున్నాను.

Deputy Speaker :— సమాధానం వచ్చిందా.........

Sri T. Nagi Reddi :— ఈ rules ను మనం ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత ఆంధ్రశాసనసభ అనుమతిస్తూ ప్రవర్తిస్తున్నాం. దానిప్రకారం non-official

28th May 1954]

దినం రద్దుపరచి official business తీసుకొనుటకు తీర్మానం అని చెబుతూ, ఎవరో అచ్చువేశారట, ఆయనది చదువుతున్నారట. హనుమంతరావు ఇదివరకు తెలివిగా మాట్లాడుతున్నాడు అనుకున్నాను, ఇప్పు డనుకోవడంలేదు, అనడం సబబుకాదు, Rules తిరస్కరించడం, rules follow అవడం అనేవిషయం తేల్చుకోవాలి. ఎవరో అచ్చుకొట్టారని చెప్పడం చాలా అప్రస్తుతమైనవిషయం. దానివిషయమై ruling ఇవ్వాలని, దాన్ని proceedings లో నుంచి తొలగించాలని కోరుతున్నాను.

Deputy Speaker — ముఖ్యమంత్రిగారు ఏదో మాట్లాడుతున్నారు. వారు చెప్పుచున్నసందర్భంలో point of orders, obstructions కల్పిస్తున్నారు. పూర్తిగా వినకుండా derogatory గా మాట్లాడారు అనడంలో అర్థంలేదు. ముఖ్యమంత్రిగారిని మాట్లాడమని కోరుతున్నాను.

The Hon. Sri T Prakasam — Official business కు పోతున్నామని వ్రాసియున్నది కనుక ఇది official business క్రింద తీసుకొనవలసినదని నాగిరెడ్డిగారి వాదన. Official business అవునా కాదా అనేసంగతి ఆలోచించి ఒక పేపరులో అచ్చువేసినంతమాత్రంచేత official business కానిదే, official business అవుతుందా ? భావించేదానికి వీలవుతుందని కనుక మొన్నదినం ఒకబిల్లులో ఏదో చెప్పారు. మీము పెట్టినబిల్లులోనే మా ఆఫీసువారు వ్రాసిన note లో adult suffrage వదలుకొన్నారనే మాట వ్రాసియున్నది. Adult suffrage వదలుకోలేదని మేమంటూయుంటే Adult suffrage వదలుకున్నారని అన్నారు. కాగితంమీద ఉన్నంతమాత్రంచేత adult suffrage గవర్నమెంటువారు వదలుకున్నారని తీర్మానంచేశారా ? చేయుటకు వీలుకాదు. కాగితం మీద official business అని వ్రాశారు. అంతేకాని official కాని business official కాదు. నాగిరెడ్డిగారుకూడా Leader of the opposition గా ఉండి అటువంటి వివాదాలు పెట్టుకుంటూవస్తే limit ఎక్కడ ఉన్నది. నేను వారిని ఆక్షేపించలేదు. వారిని insult చేయలేదు. నీవు వ్రాశావు. నీ మొగాన పెట్టుకున్నావని నామీదచెప్పుట సబబుగాలేదు. అవకాశంలేదు నేను చాలాకాలంనుంచి ఈ విషయంలో తెలుసుకొనుటకు అవకాశం కల్పించుకుంటూయున్న మనిషిని. కాని కొత్తగావచ్చినవాడనుకాను. 24 rule suspend చేశాము. Non-official day, Non official business మానివేశాం. అందువల్ల మీరు చేయదలచుకొన్న ఆలోచన చేసుకోవచ్చును అని నేను చెప్పినదానికి అర్థంకాని అంతకంటే అవకాశం ఏమీలేదు.

ఆపాయింటుమీద ఏమీచెప్పడానికి లేదని ఇదివరకే మనవిచేశాను. ఇది న్యాయప్రకారం పనిచేసికొనడంలేదు. మనిషి నెమ్మదిగా మాట్లాడుతున్నాను గదా లొంగుతున్నాను గదా అని ఒకళవారి తీసుకోవచ్చు అని అనుకో కూడదు. నాకు సంబంధించినంతవరకు ఇది official business కాదు. Official business క్రిందపెట్టమని కోరిందికాదు Privilege motion అని అన్నారు. ఎక్కడో సంజీవరెడ్డిగారు మాట్లాడారు అనే సంగతి

[The Hon. Sri T. Prakasam] [28th May 1954

తీసుకొనిరావడానికి అంతగా అవకాశంలేదు. మీబోటివారు Chair లో కూర్చొనివున్నప్పుడు రూలింగు ఇచ్చి ఉండవలసింది.

మూడవ objection ఆచరలో పెట్టుతారా పెట్టరా అనే అంశము అర్థంచేసుకో తగ్గ అంశము. దానినిబట్టే మీరు గ్రహించవచ్చును. నాగిరెడ్డిగారు గ్రహించవచ్చును. అందరూ గ్రహించవచ్చును. సంజీవరెడ్డిగారు ఏదో ఒకమాట బయటమాట్లాడినారు అను కోండి. ఆ మాటలకు ఎందుకు గవర్నమెంటు జవాబుదారీ అవుతుంది? ఇది అందరకు తెలిసిన ప్రశ్న. నేను ఎంతో ఆలోచించి స్టేటుమెంటు మీకు ఇవ్వవలెను. రాజీనామా పెట్టు తానో పెట్టనో ? దేశంలో position ఏవిధంగా ఉంది ? ప్రజలతరఫునవచ్చిన మాటమీద రాజీనామా పెట్టుతామో పెట్టమో కొంతకాలం వేచిచూడండి రాజీనామా ఇచ్చుటకు కొన్ని రూల్సు ఉన్నాయి. రాజీనామా ఇస్తావాలేదా అంటే అర్థం తెలుసుకొని మాట్లాడ వలెను. దేశంలో ప్రజలత రఫున పనిచేస్తున్నపుడు ఈ గవర్నమెంటులో పనిచేయలేము, మేము వెళ్లిపోతామని చెప్పుటకు ఎంతో ఆలోచన కావలెను. అమలులో పెడుతారా పెట్టరా అంటే అమలులో పెట్టుతామో లేదో మీకే తెలుస్తుంది. తెలిసి మీరు అడుగుతున్నారంటే నాకు కొంచెము కష్టముగ ఉంటుంది. ప్యాసు అయింది అంటారు ; ఏమి ప్యాసు అయింది ? 100 సవరణలు పెట్టారు. Speaker గారు ఏది ప్యాసుఅయింది ఏది ప్యాసుకాలేదు అని తెలిసికొనడం బ్రహ్మాండమైన సంగతి. నేను రాజీనామా ఇచ్చిపోయ్యేవాణ్ణా ? కాదు. మీకంపెనీ వదలిపెట్టి పోయ్యేవాడను కాను నాకు ఒంటిలో శక్తిలేదు అని చెప్పి పారిపోను. Chief Minister స్థానము జవాబు దారితోకూడినది. గవర్నమెంటును రద్దుచేయడంలో గాని శాసనసభకు సెలవు ఇవ్వడంలోగాని పూర్తి జవాబుదారీగల మనిషిని

మీతరఫున ఒకరు మాతరఫున ఒకరు యిట్లా ఒకరిమీద ఒకరు లేచి మాట్లాడుతూ వుంటే ఈ స్పీకరుగారు ఏమిచేస్తారు? ఇంతటితో ఈ చర్చను ముగింపుచెయ్యండి. Opposition Leader నాగిరెడ్డిగారిని కూడ ఆలోచించుకోవలసినదిగా చెప్పుతున్నాను. మనమంతా యింతవరకు కలిసి పనిచేసుకుంటూ వస్తున్నాము. ఎవరు ఏమి అడిగింది పోల్చుకోటానికి అవకాశంలేకుండా మీరందరు మాట్లాడారు. ఛీఫ్ మినిస్టరుకు తెలుసుకోడానికైనా అవకాశం యివ్వాలా ? మీకు పుణ్యంవుంటుంది. ఇకమీద దీనినిగురించి సమర్థించటానికి ప్రయత్నించకండి. సమర్థించడానికి వీలులేదుగూడ. నేను చివరిదాకా నిలబడుతాను. మధ్యలో వదిలిపెట్టి పారిపోను. రాజీనామా ఇస్తారా ? లేదా ? అని అంటే భయపడి పారిపోయేవాడిని గాను. మిమ్మలను వదలుకోలేను. మీతోబాటే చివరిదాకా వుంటాను. మొదట్లోనే Speaker గారు దీనిమీద రూలింగ్ యిచ్చివుండవలసినది. వెంటనే దీనిమీద రూలింగ్ ఈయవలసినదిగా కోరుతున్నాను.

Deputy Speaker :— No more points of orders చాలావిపులమైన చర్చ జరిగింది, ప్రస్తుతమో - అప్రస్తుతమో - ఇటువంటి confusion సభ్యులకు, స్పీకరుకూ

28th May 1954] [The Hon. Sri T. Prakasam]

పరిపాటి అగుటచేత యింతకాలం discussion allow చేయటం జరిగింది. Official resolution లో

"That the Report of the Andhra Prohibition Enquiry Committee appointed by the Government, in G. O. Ms. No. 13, Revenue, dated 6th January, 1954, and Memorandum No 17156-4/54-10 dated the 9th January, 1954, be taken into consideration", అనివున్నది.

Non-official amendment లో "and on such consideration this Assembly resolves that the recommendations contained in the report be implemented by the Government forthwith".

అని వున్నది. ఈ రిపోర్టుమీద House యొక్క opinion తీసుకొని ఆవిషయం consider చేయ్యాలని యీ resolution పెట్టారు.

అందుచేతను, House యొక్క opinion నిన్న యిక్కడ తీసుకోవటం జరిగింది. దానిని వెంటనే ప్రభుత్వం ఆచరణలో పెట్టటమా, పెట్టకపోవటమా అన్నది వారిమీదనే, ఆధారపడివున్నది. ఇప్పుడే పెట్టకపోతే, Ministry నుంచి తొలగిపొమ్మని చెప్పటానికి Speaker కు అధికారంలేదు. ఒకమెంబరు House యొక్క అభిప్రాయము వెల్లడిచేసినతరువాత ఆ అభిప్రాయముమీద తన అభిప్రాయం చెప్పడానికి, తనకు అధికారం వుంది. దీనిమీద, privilege motion ఏమీలేదని చెబుతున్నాను. ఒకవేళ Ministry వాటిని implement చేయకపోతే, వారిమీద no confidence motion, House లో తీసుకొనిరావడానికి, మీకు అధికారంవుంది. కొంతకాలమువరకు వేచివుండి అది అవసరమైతే, వుపయోగించుకొనవలసినదిగా కోరుతున్నాను. కాబట్టి ఇందులో point of order గాని, privilege గాని లేదు. అందువల్ల దీనిని rule out చేస్తున్నాను.

Sri G. Latchanna:— నిన్నజరిగింది official తీర్మానమా? లేక non-official తీర్మానమా? వివరించమని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:— I have given my ruling; there is no explanation called for. I am going to the next item in the agenda.

Sri G. Latchanna:— నిన్నటి resolution గురించి తెలుసుకొనగోరుతున్నాను.

ADJOURNMENT MOTION RE: BEEDI WORKERS' STRIKE IN NELLORE

[28th May 1954

Deputy Speaker —తరువాత business కు పోతున్నాను. Sri M. Venkata-Subba Reddy గారు adjournment motion యిచ్చారు ఆ motion చదవండి

Sri M Venkatasubba Reddy :— Adjournment motion చదివిన తరువాత, దీనిమీద కొద్దిగా వివరించటానికి, అనుమతి యివ్వమని కోరుతున్నారు.

Deputy Speaker — Adjournment motion మాత్రమే చదవమని చెప్పాను.

Sri M. Venkatasubba Reddi :— Mr. Deputy Speaker Sir, I shall read the adjournment motion standing in my name:—

> This House stands adjourned to discuss a definite matter of urgent public importance, namely, the indiscriminate arrests by Government of about sixty people in connection with the Beedi Workers' strike at Nellore on 22-5-54 neglecting to implement the Award on Beedi Labour given by the Tribunal appointed by the Government of Madras in 1949 consisting of Sri Markandeyulu, the High Court Judge.

Deputy Speaker — ఇది ordinary administration కు సంబంధించినది కాబట్టి దీనిని rule out చేస్తున్నాను. తరువాత Sri G. Lachanna గారి censure motion తీసుకుంటున్నాను.

MOTION UNDER RULE 48 OF THE MADRAS ASSEMBLY RULES

Sri G. Latchanna :— "This House disapproves the policy of the Ministry, more particularly, for their failure to fulfil their oft-repeated promise to bring forward, before the sittings of the Assembly in Waltair conclude, the necessary Legislation to protect thousands of Inam ryots from mass-scale evictions and court litigations".

ఈ censure motion గురించి ముందుగా కొన్నిమాటలు చెప్పదలుచుకున్నాను. నేను యీ motion ను move చేయదలుచుకోలేదు. ఇనాం రైతులనుగురించి శాసనం చేస్తామని ఆంధ్రశాసనసభనిర్మాణం అయినతరువాత ప్రతిసమావేశములోనూ......

[illegible]

Sri R. L[illegible] — [illegible] a motion is moved a speech [illegible] withdrawn or not [illegible], I [illegible] the [illegible] speech

D[illegible] — [illegible]

Sri G. Latchanna — [illegible] motion [illegible]

Deputy Speaker — ఇప్పుడు agenda లో ఇంకేమి business [illegible]. House adjourn చేయడానికి ప్రభుత్వముయొక్క అభిప్రాయం తెలుసుకొని అవిధంగా చేస్తాము. వారికేమైనాకూడ వారి అభిప్రాయమును తెలుపవలెనని కోరుతున్నాను.

Sri T. Nagi Reddi :— Let the Government give the reply. I have nothing to do now.

The Hon. Sri T. Prakasam — మేము ఇచ్చేజవాబు ఏమిలేదు.

Sri P. Pundarikashacharyulu — ఈ రోజు agenda లో ఇంకేమీ ఏమీలేదు.

Sri G. Latchanna — House ఇష్టపడితే రెండవ business ఎత్తవచ్చు

The Hon. Sri N. Sanjeeva Reddi —Sir, may I know if permission is given to Latchanna to withdraw his motion.

Deputy Speaker — అతను అసలు move చేయదలచుకోలేదు. కనుక permission అనవసరము. రేపుఉదయం 9 గంటలకు సభను వాయిదా వేస్తున్నాను.

The House then adjourned till 9 A. M. the next day.

APPENDIX No. I

[VIDE ANSWER TO SHORT NOTICE STARRED QUESTION No 669 PUT BY SRI K KRISHNA RAO AT THE MEETING OF THE ASSEMBLY HELD ON 28-5-54]

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

Statement showing the Loans under the Madras Cottage Industries Loans and Subsidy Rules 1948 vide Clause *(a)* of Legislative Assembly Question No. 1484 (Starred).

		No of applications	Amount of loans sanctioned	Amount of loans actually disbursed
NELLORE	1950-51 1951-52 1952-53	Nil	Nil	Nil
CHITTOOR	1950-51	Nil	Nil	Nil
	1951-52	1	Rs 500/-	Nil
	1952-53	Nil	Nil	Rs 500/-
KURNOOL:	1950-51	Nil	Nil	Nil
	1951-52	Nil	Nil	Nil
	1952-53	2	Rs 1,000/-	Nil
ANANTAPUR	1950-51 ..	Nil	Nil	Nil
	1951-52: .	Nil	Nil	Nil
	1952-53	36	Rs. 4,135/-	Rs 3,035/-
CUDDAPAH	1950-51 ..	Nil	Nil	Nil
	1951-52 .	Nil	Nil	Nil
	1952-53 ...	145	Rs 9,280/-	Rs 9,280/-

Sree Rama Press, Madras-21.
4-1955